RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



09 ఏప్రిల్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:265

## ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

**ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు**

**x చట్టసవరణ తో డబుల్ రిజిస్ట్రేషన్ కు చెక్**

**x రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు.

రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు.

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (ఖీ.వా), మేడ్చల్ (ఖీ.వా), మహబూబ్ నగర్(ఖీ.వా), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జాప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు.

ప్రజలు నేరుగా "తీవణతిబబితీజీబితినీని.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని" వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చున్నారు.

స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

**అధిక రద్దీ కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకం**

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాలలో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు మరియు సిబ్బందిని నియమించడం జరిగిందని, దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట ? సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేయడం జరిగిందని తెలిపారు.

**దస్తావేజులను స్వయంగా తయారు చేసుకోవచ్చు**

రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా

మిగతా 2లో

## 12 ఏళ్ల తర్వాత తుది తీర్పు ఇచ్చిన హైకోర్టు



హైదరాబాద్, ఏప్రిల్ 8 దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసులో ఐదుగురు దోషులకు హైకోర్టు ఉరిశిక్షను ఖరారు చేసింది. బాంబు పేలుళ్ల కేసులో దోషుల పిటిషన్?ను న్యాయస్థానం డిస్మిస్? చేసింది. ఐదుగురు నిందితులకు 2016లో ఎన్?ఐఏ కోర్టు ఉరిశిక్షను విధించగా, ఎన్?ఐఏ కోర్టు తీర్పును రద్దు చేయాలని వారంతా హైకోర్టుకు అప్పీల్?కు వెళ్లారు. ఆ ఐదుగురు నిందితులు చేసిన అప్పీళ్లను హైకోర్టు తిరస్కరించింది. ఎన్?ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది.

అసలేం జరిగింది? : 2013 ఫిబ్రవరి 21వ తేదీన మొదటి పేలుడు రాత్రి 7 గంటల సమయంలో మలక్?పేట పోలీస్? స్టేషన్? పరిధిలోకి వచ్చే దిల్?సుఖ్?నగర్?లోని 107 నంబరు గల బస్?స్టాప్? వద్ద జరిగింది. మరికొద్ది క్షణాల వ్యవధిలో కోణార్క్? థియేటర్? సమీపంలోని ఏ-1 మిర్చి సెంటర్? వద్ద రెండో పేలుడు సంభవించింది. ఈ పేలుళ్ల దాటికి మొత్తం 18 మంది మృత్యువాతపడగా, 131 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో మహిళ, ఆమె గర్భంలో ఉన్న శిశువుకు కూడా గాయాలయ్యాయి. ఈ పేలుడుపై సరూర్?నగర్? పోలీసులు కేసు నమోదు చేసి, అప్పట్లో దర్యాప్తు ప్రారంభించారు.

ఈ పేలుళ్ల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని భావించగా, కేంద్ర హోంశాఖ ఆదేశాలతో జాతీయ దర్యాప్తు సంస్థ రంగంలోకి దిగింది. హైదరాబాద్?లో నమోదైన ఈ రెండు కేసులు ఎన్ఐఏకి బదిలీ అయ్యాయి. దర్యాప్తు ప్రారంభించిన ఎన్ఐఏ ఇండియన్ ముజాహుద్దీన్ ఉగ్రవాద సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడినట్లు గుర్తించింది.

దర్యాప్తులో భాగంగా అహ్మద్ సిద్దిబప్ప జరార్ అలియాస్ యాసిన్ బత్కల్, అబ్దుల్లా అక్తర్ అలియాస్ హద్దిలను 2013లోనే ఇండో-నేపాల్ బోర్డర్ సమీపంలో అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు నేరం ఒప్పుకున్నారు. వీరిద్దరు ఇచ్చిన సమాచారం మేరకు బిహార్?కు చెందిన తహసీన్ అక్తర్, పాకిస్థాన్?కు చెందిన జియా ఉర్ రెహమాన్?లను 2014 మేలో రాజస్థాన్?లో ఉన్నట్లు తెలుసుకున్నారు. వారిని దిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు పుణేకు చెందిన అజీజ్ షేక్?ను సైతం ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.

నిందితుల విచారణలో పేలుళ్లకు కీలక సూత్రధారి మహ్మద్ రియాజ్ అలియా రియాజ్ బక్తల్?గా గుర్తించారు. కర్ణాటక బక్తల్?కు చెందిన రియాజ్ బక్తల్ ఇప్పటికీ పాకిస్థాన్?లో తలదాచుకున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. అతనిపై రెడ్ కార్నర్ నోటీసు సైతం జారీ చేశారు. అయితే ఈ ఘటనపై దర్యాప్తు చేసిన ఎన్ఐఏ ఆరుగురు నిందితులపై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 3 చార్జిషీట్లు దాఖలు చేసింది. ఉగ్రవాద కార్యకలాపాల వ్యవహారంలో గతంలో నిందితులపై కేసులు ఉన్నట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు రియాజ్ బక్తల్ మినహా మిగిలిన ఐదుగురు నిందితులపై ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 2015లో ట్రయల్ కొనసాగింది.ఐదుగురికి ఉరిశిక్ష విచాణలో భాగంగా 157 మంది సాక్షులను విచారించారు. వారి నుంచి సేకరించిన ఆధారాలు ఎన్ఐఏ కోర్టుకు సమర్పించింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించింది. 2016 డిసెంబర్ 19న ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు వారికి జైలు శిక్ష, జరిమానాలతో పాటు ఉరిశిక్ష విధించింది. కాగా ఎన్ఐఏ కోర్టు తీర్పుపై నిందితులు అదే ఏడాది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి హైకోర్టులో నిందితుల పిటిషన్?పై విచారణ జరుగుతోంది. నిందితులు అంతా ప్రస్తుతం పలు జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవాళ దీనిపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చి, వారు దాఖలు చేసిన అప్పీల్?ను డిస్మిస్? చేసింది

## తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం: వాతావరణ కేంద్రం

హైదరాబాద్ ఏప్రిల్ 8 :తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఈ జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.మరోవైపు, బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇవాళ, రేపు ఏపీలోని కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. దీంతో ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడవద్దని సూచించింది. వర్షాల నేపథ్యంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులను ఆదేశించాయి. కాగా, ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అకాల వర్షాలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిహెచ్ఎంసి కి అత్యధికంగా నిధులు మంజూరు చేసిన ప్రజా పాలన ప్రభుత్వం

**ఒక్క ఏడాదిలో రూ.2752 కోట్లు విడుదల**

**జిహెచ్ఎంసి అభివృద్ధికి ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**గత ప్రభుత్వం పదేళ్లలో విడుదల చేసిన నిధులు రూ.3652 కోట్లు మాత్రమే**

**నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి..**



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఏప్రిల్ 08: జిహెచ్ఎంసి కి నిధుల కేటాయింపులో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన రికార్డు నమోదు చేసిందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసి కి సుమారుగా రూ.6045 కోట్లు కేటాయించగా, ఇప్పటి వరకు రూ.2752 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. అందులో బడ్జెట్ లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు విడుదల చేయగా, స్టాంప్ డ్యూటీ అమౌంట్ రూ.1150 కోట్లు, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ రూ.49.36 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసీకి పది సంవత్సరాల కాలంలో (2014-2023) కేవలం రూ.3652 కోట్ల నిధులు విడుదల చేసిందని, అందులో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ గ్రాంట్ రూ.1415.39 కోట్లు కాగా, స్టాంప్ డ్యూటీ రూ.1776.53 కోట్లు, కేటాయించిన బడ్జెట్లో రూ.460.79 కోట్ల నిధులు మాత్రమే విడుదల చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి కి 10 సంవత్సరాలలో ఇచ్చిన మొత్తం కంటే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే ఎక్కువ నిధులు విడుదల చేయడం జిహెచ్ఎంసి అభివృద్ధికి కీలకమైన సంకేతంగా చెప్పవచ్చున్నారు.నిధుల కేటాయింపు, విడుదల నగర మౌలిక వసతుల అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణ పనులకు, వివిధ ప్రాజెక్టులకు, నగర శుభ్రతకు, ప్రజల భద్రతకు ఘననీయంగా తోడ్పడతాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. ప్రజాపాలన రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడం ఇందుకు నిదర్శనమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మేయర్‌నగర ప్రజల తరఫున కృత్షతలు తెలిపారు.

## రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం.



వార్తా 2 లో

ప్రజాబలం

09 ఏప్రిల్ 2025 బుధవారం

# ఆదివాసీలపై దమనకాండ

దేశవ్యాప్తంగా కోట్లాది మంద గిరిజనులను ప్రభావితం చేస్తున్న అటవీ హక్కుల చట్టం 2006కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై 2025 ఏప్రిల్ -2 న సుప్రీం కోర్టులో మరలా విచారణకు వచ్చింది. పిటిషన్‌దారులు చట్టం రాజ్యాంగ చట్టబద్ధతను ప్రశ్నించారు. భారత దేశంలోని అటవీ ప్రాంతం లో లేదా దాని సమీపంలో అనేక షెడ్యూల్డ్ తెగలతో సహా 25 కోట్ల మంది నివసిస్తున్నారు. వీరిలో 10 కోట్ల పైగా ఆదివాసీ గిరిజనులున్నారు. ప్రాచీన కాలంనుండి దేశంలోని గిరిజన వర్గాలు అడవులతో పెనవేసుకుని జీవిస్తున్నారు. వారి జీవన విధానం, ఉనికి అడవిపై ఆధారపడి ఉంది. అడవిపై గిరిజనుల హక్కులను వలస పాలకుల నుంచి నేటి దేశపాలకుల వరకు నిరాకరిస్తూనే ఉన్నారు. భారతీయ అటవీ చట్టం 1927 , వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్ ) యాక్ట్ 1972 ఏ ప్రాంతాన్నైనా రక్షిత అడవిగా లేదా గ్రామ అడవిగా ప్రకటించటానికి ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఈ అధికారంతో జాతీయ ఉద్యానవనం, వన్యప్రాణుల అభయారణ్యం, టైగర్ రిజర్వు ఫారెస్టు ప్రాంతాలుగా ప్రకటించి గిరిజనులను ఆ ప్రాంతాలనుంచి తొలగించే చర్యలను పాలక ప్రభుత్వాల పూనుకుంటున్నాయి. పై పరిస్థితుల కారణంగా లక్షలాది మంది గిరిజనులు తమ సొంత భూమిలో, ఇళ్లలో ఆక్రమణదారులుగా ముద్రపడి వేధింపులు, బహిష్కరణలు మొదలైన వాటికి గురౌతున్నారు. తరతరాలుగా అడవిపై ఉన్న తమ హక్కును కాలరాస్తున్న వలస పాలకులకు, వారి అడుగుజాడల్లో నడుస్తున్న దేశీయ పాలకులకు వ్యతిరేకం సుదీర్ఘకాలంగా చేసిన పోరాటాలు చేసిన ఫలితమే అటవీ హక్కుల చట్టం. ఈ చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం 18- డిసెంబర్, 2006న పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. 2007 డిసెంబర్, -31న ఈ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టాన్ని గిరిజన హక్కుల చట్టం, గిరిజన భూమి చట్టం అని కూడ పిలుస్తారు. 1 జనవరి, -2008న ఈ చట్టం విధానపరమైన అంశాలను భర్తీ చేయటానికి గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ రూపొందించిన నోటిఫికేషన్ వెలువడింది. ఈ చట్టం ద్వారా అర్హత కలిగిన గిరిజనులకు 13 హక్కులు కల్పిస్తున్నట్లు చెప్పటం జరిగింది. వీటిల్లో భూమి, అటవీ ఉత్పత్తులు, అడవుల నిర్వహణ మొదలగు అంశాలు ఉన్నాయి. చట్టయోగ్యమైన ప్రతి గిరిజన కుటుంబానికి 10 ఎకరాల అటవీ భూమికి చట్టబద్ధ హక్కులు ఇస్తారు. అటవీ భూమిసాగు చేస్తున్నట్లు గిరిజనులే నిరూపించుకోవాలి.చాలా మంది అమాయక గిరిజనులకు అలా నిరూపించుకునే ఆధారాలు ఉండవు. ఫలితంగా చాలా గిరిజన కుటుంబాలు భూమికి దూరమవుతాయి. చట్టంలో గిరిజనేతరులకు కూడా భూమిని పొందే అవకాశాలు కల్పించారు. ఫలితంగా గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనేతురుల పరమవుతాయి. అటవీ హక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పుడు అటవీ పరిరక్షకులుగా చెప్పుకునేవారు, రిటైర్డ్ అటవీ శాఖ అధికారులు, అటవీ అధికారులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు హైకోర్టు, సుప్రీం కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు చేశారు. 2008 మార్చిలో వైల్డ్ లైఫ్ ఫస్ట్, నేచర్ కన్జర్వేషన్ సొసైటీ, టైగర్ రీసెర్స్ అండ్ కన్జర్వేషన్ ట్రస్, ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా ఉన్నాయి. పిటిషనర్లు చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేశారు. 2015 జనవరిలో ఈ కేసులను వైల్డ్ లైఫ్ ఫస్ట్, ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇతరులు కలిసి విచారణ కోసం సుప్రీం కోర్టుకు బదిలీచేశారు. 2016లో అటవీ హక్కుల చట్టం కింద ఇప్పటివరకు భూ హక్కుల తిరస్కారానికి గురైన కుటుంబాలను, ఆ భూములనుంచి ఖాళీ చేయించటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని చట్ట వ్యతిరేకులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశిస్తూ 13 ఫిబ్రవరి -2019న మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. భూహక్కుల తిరస్కరణకు గురైనవారిని తొలగించటానికి తీసుకున్నచర్యల గురించి కోర్టుకు తెలియచేయాలని ఆదేశించింది.సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం సాగు చేసుకుంటున్న 17 లక్షల గిరిజన కుటుంబాలు భూముల నుంచి తొలగించబడతారు.సుప్రీం కోర్టు నిర్ణయంపై గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత ఏర్పడింది. దేశవ్యాప్తంగా పెద్దఎత్తున గిరిజనులు ఆందోళనలు చేశారు. మోడీ ప్రభుత్వంపై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశా రు. ఫలితంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ స్పందించటంతో సుప్రీం కోర్టు 28- ఫిబ్రవరి 2019న తన తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. అటవీ హక్కుల చట్టాన్ని గిరిజనుల పోరాటాన్ని పక్కదారి పట్టించడానకే యుపిఎ ప్రభుత్వం చేసిందే గాని దాన్ని సక్రమంగా అమలు జరపాలన ఉద్దేశం లేకపోగా దాన్ని నీరుకార్చే విధంగా వ్యవహరించింది. మాజీ అటవీ అధికారులు, అటవీ శాఖ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేయటం అందులో భాగమే. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా అటవీశాఖ చట్టానికి వ్యతిరేకంగా కోర్టుకు ఎలా వ్యతిరేక పిటిషన్ వేస్తారు. చట్టం వల్ల అడవులు నాశనమై, పర్యావరణం దెబ్బతింటుందని గగ్గోలు పెట్టే స్వచ్ఛంద సంస్థలు, కొందరు వ్యక్తులు అటవీ విధ్వంసానికి, పర్యావరణ కాలుష్యానికి బహుళజాతి సంస్థలు, బడా పారిశ్రామికవేత్తలే కారణమన్న వాస్తవాన్ని మరుగుపరుస్తూ వాటి దోపిడీకి మద్దతు పలుకుతున్నారు. గిరిజనులే అడవులకు రక్షణగా ఉన్న వాస్తవంపై దాడి చేస్తున్నారు.దేశంలోని అడవుల స్థితిపై ఫిబ్రవరి 2019న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం 201318 మధ్య 3,015 చ.కి. అటవీ భూమిని మైనింగ్, ఇతర ప్రాజెక్టుల కోసం మళ్లించారని, గిరిజనులు అడవులను నాశనం చేసినట్లు ఎటువంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఇటీవల పర్యావరణ పరిరక్షణ చట్టాల్లో సడలింపు దేశవ్యాప్తంగా అడవుల వనరులు దోపిడీకి, భారీ నిర్మాణ ప్రాజెక్టులు పెరగటానికి దారితీసి అటవీ విస్తీర్ణత తగ్గటానికి కారణంగా ఉంది. భారతదేశం కూడా సంతకం చేసిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (సిఒపి పార్టీల సమావేశం), ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్),సిబిడి, గ్లోబల్ బయోడైవర్సిటీ, చట్టంలో ప్రపంచ విధాన చర్చలు, అడవులు, జీవవైవిధ్య నిర్వహణ పాలన రక్షణ కోసం ఆదివాసీ సముదాయాలకు ఉన్న సాంప్రదాయ హక్కులను బలోపేతం చేయాలని పిలుపు ఇచ్చాయి. సమావేశ పిలుపుకు భిన్నంగా గిరిజనుల సాంప్రదాయ హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నది. అటవీ హక్కుల సవరణ చట్టంచేసి అటవీ భూములను బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే విధానాలను చట్టంలో చేర్చింది. గ్రామసభల నిర్ణయాలను పక్కనపెట్టింది.అటవీ భూముల్లో ఏవైనా మార్పులు జరిగే ముందు గ్రామ సభల లిఖితపూర్వక అనుమతి పొందాలని నిర్ధారిస్తూ 2009 లో సర్క్యులర్ జారీ చేయబడింది. ఈ సర్క్యులర్ భిన్నంగా ప్రధాని మోడీ కార్యాలయం అన్ని సందర్భాల్లోనూ గ్రామ సభల అనుమతి అవసరం లేదని సంబంధిత మంత్రిత్వ శాఖకు సూచించటం ద్వారా చట్టాన్ని నీరుగార్చటానికి పూనుకుంది. పర్యావరణ, గిరిజన మంత్రిత్వ శాఖలు ఈ మార్పులను అంగీకరించాయి.అయితే సుప్రీం కోర్టు దాన్ని వ్యతిరేకించి గ్రామసభల హక్కులను తిరిగి పేర్కొంది. భారతదేశ అటవీ పాలన విధానం, అటవీ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేసింది. ఇటీవల సంవత్సరాల్లో అటవీ, పర్యావరణ చట్టాలను నీరుగార్చటం వల్ల పారిశ్రామిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పేరుతో గత 15 సంవత్సరాల్లో 3 లక్షల హెక్టార్లకు పైగా అటవీ భూమిని కేంద్ర ప్రభుత్వాలు మళ్లించాయి. 60 వేల హెక్టార్లు భూమిని మైనింగ్ తవ్వకాలకు పారిశ్రామిక వేత్తల కేటాయించారు. అటవీ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా పిటిషన్లు దాఖలు చేసిన వారంతా తరతరాలుగా అడవిపై గిరిజనుల హక్కును వ్యతిరేకిస్తూ, బడా పారిశ్రామికవేత్తల దోపిడీ కి మద్దతుగా నిలబడుతున్నారు. తద్వారా అడవి విధ్వంసకారులతో చేతులు కలుపుతున్నారు.2- ఏప్రిల్, 2025 మరలా అటవీ హక్కుల చట్టం సుప్రీం కోర్టు విచారణకు వచ్చింది. వెనకబడిన అమాయక గిరిజనులకు భూమి పత్రాలు పొందాలన్నది తెలియదు. సాగు చేసుకుంటున్న భూమి తనదే గదా అన్నది మాత్రమే తెలుసు. ఇలాంటి అమాయక గిరిజనులు భూమి హక్కులు నిరూపించుకోలేదనే పేరుతో అడవినుంచి తొలగించటానికి సుప్రీం కోర్టు నిరాకరించటం న్యాయబద్ధగా ఉంటుంది. గ్రామసభల ద్వారా భూమి హక్కుల నిర్ధారించాలని, గిరిజనేతర అటవీ ఆక్రమణదారులను భూములనుండి తొలగించాలని, అడవిపై గిరిజనుల హక్కును గుర్తించాలని యావన్మంది గిరిజనులు ఉద్యమించాలి.

# రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం.

ఉన్నత అధికారులతో హైదరాబాదులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం.
హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ.
జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం.
15 న తుది ప్రణాళిక తయారు కి వేములవాడ రానున్న ఉన్నతాధికారులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజాభవన్ లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ విస్తరణ పనులపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓ ఎస్ డి సోమరాజు సమక్షంలో సమావేశం నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరై పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు చేసి, చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించారు. ఇట్టి పనులు చేపట్టుటకు ఆర్ అండ్ బి శాఖ మరియు దేవాదాశాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్వహించనైనదని తెలిపారు.

ఈ నెల 15వ తేదీన కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయంలో మరోసారి శృంగేరి పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు.

ఈనెల 20వ తేదీ లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈనెల 21వ తేదీన టెండర్ ప్రక్రియ చేపట్టుటకు ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు.

రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15వ తేదీ నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్న పూజలు, కోడె మొక్కుబడి మొదలుకొని విజారిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు.

జూన్ 10వ తేదీ లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యం క్యూలైన్లు ఏర్పాటు చేయుట, మరియు వేద పాఠశాల యందు స్థలంలో శృంగేరి శంకర మఠం ఖాళీ స్థలంలో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణం మొదలగునవి నిర్వహించుటకు వీలుగా తగు ఏర్పాటు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ ( సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, దేవాదాయశాఖ అడిషనల్ కమిషనర్ స్తపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానం వారు పాల్గొన్నారు.

# 2029లో పులివెందుల లో టీడీపీ దే విజయం: ఇన్చార్జి మంత్రి సవిత







పులివెందుల,

మా ప్రభుత్వంలో కక్షసాధింపులకు తావేలేదు.
నియోజక వర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి.
కుప్పంతో సమానంగా పులివెందులకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పసుపు జెండా ఎగరాలి.
మహానాడును విజయవంతం చేద్దాం.
ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి.
తెలుగు తమ్ముళ్లకు ఇన్చార్జి మంత్రి పిలుపు.

పులివెందుల 2029 సాధారణ ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం సాధించడం తథ్యమని, రానున్న స్థానిక సంస్థల్లోనూ పసుపు జెండా రెపరెపలు ఖాయమని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్..సవిత ధీమా వ్యక్తంచేశారు. పులివెందులలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో టీడీపీ కార్యకర్తల నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పులివెందుల టీడీపీ కార్యకర్తల పోరాటం తిరుగులేనిదన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్కసారి ఛాన్స్ అంటూ బ్రతిమాలిడిన జగన్ కు పులివెందులలో 93 వేల మెజార్టీ వస్తే...2024 నాటికి 60 వేలకు తగ్గిపోయిందన్నారు. ఈ మెజార్టీ టీడీపీ ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారెందరికో వచ్చిందన్నారు. 2029 ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా కాంట్రాక్టర్లందరూ బిల్లులు చెల్లించామన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్, టీడీపీ నాయకులు, సానుభూతి పరులు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదన్నారు.

పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి:

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారని మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు కుప్పం, పులివెందులను వేర్వేరుగా చూడడం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలను కుప్పం మాదిరిగానే అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ముఖ్యంగా పులివెందుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుదాం.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందులలో అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటుదామని ఆ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, పేదోడి ఆకలి తీర్చామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకున్న విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున్న ఇవ్వబోతున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు అందజేయబోతున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

మహానాడును విజయవంతం చేద్దాం:

కోటీ రెండు లక్షలకు పైగా కార్యకర్తల బలం టీడీపీ సొంతమని మంత్రి సవిత తెలిపారు. ఆస్తులు, ప్రాణాలు కోల్పోయినా తెలుగు తమ్ముళ్లు తమ భుజాన ఉన్న పసుపు జెండాను దించకుండా టీడీపీని విజయ.తీరాలకు చేరుస్తున్నారన్నారు. అందుకే ఏ పార్టీలోనూ దక్కని గౌరవం టీడీపీలో కార్యకర్తలకు దక్కుతుందన్నారు. మంత్రి నారా లోకేశ్. కార్యకర్తలకు అండగా నిలుస్తూ, జీవిత బీమా సౌకర్యం కల్పించారన్నారు. వారి కష్ట సుఖాలకు వెన్నుదన్నుగా ఉంటున్నారన్నారు. పార్టీ, ప్రభుత్వ పదవుల కేటాయింపులో నిజమైన కార్యకర్తలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాబోయే మహానాడు.ను కడపలో నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు కడపకు రానున్నారని, వారందరికీ సంతృప్తి గొలిపేలా సేవలందించాలని మంత్రి సవిత కోరారు. కడప జిల్లా తెలుగు తమ్ముళ్లంతా ఐక్యంగా మహానాడుకు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యలను పరిష్కరించుకుంటాం: మంత్రి సవిత.

పార్టీలో చిన్న చిన్న సమస్యలున్నాయని, ప్రతి కుటుంబంలోనూ, ప్రతి పార్టీలోనూ ఇటువంటివి సహజమేనని మంత్రి సవిత తెలిపారు. ఆ సమస్యలను కూర్చొని పరిష్కరించు.కుంటామన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానని, ఫోన్ ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని సంప్రదించొచ్చునని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, పులివెందుల ఇన్చార్జి బీటెక్ రవి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి, శాసన మండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 10 నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానం

మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజు పైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

డబుల్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణ

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మా ఆస్తి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుండి ఎక్కువగా వస్తున్నాయని, డబుల్ రిజిస్ట్రేషన్ లను నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదేవిధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22 కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

# పోరాట యోధుడు నర్రా రాఘవరెడ్డి

ఆయన కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన ఒక రాజీలేని పోరాట యోధుడు. అలుపెరుగని కమ్యూనిస్టు ధీరుడు. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రాణంగా భావించిన ఆదర్శమూర్తి. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ప్రజల మనిషి. అణగారిన వర్గాల పక్షపాతిగా, కష్ట జీవుల రాజ్య స్థాపనకు అహర్నిశలు పోరాడిన నేత. ఆరు సార్లు చట్టసభకు ఎన్నికైన మచ్చలేని ప్రజాప్రతినిధి. కమ్యూనిస్టుగా రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆ ఆదర్శ నేతనే నర్రా రాఘవరెడ్డి. నర్రా రాఘవ రెడ్డి ప్రజా జీవితం అత్యంత పారదర్శకం. ఆయన అతి సాధారణ జీవితం రాజకీయ నేతలకు ఆదర్శం. నర్రా రాఘవరెడ్డి ఆదర్శ కమ్యూనిస్టు, కడు బీదరికంలో పుట్టి, అంతంత మాత్రం చదువుతో జీవ నం కోసం వలసవెళ్లి మిల్లు కార్మికునిగా జీవితం ఆరంభించిన రాఘవరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా, కార్యకర్తగా, నేతగా ఎదిగారు. నిరంతరం ప్రజల మధ్య మసలుతూ, వారి సమస్యలను ఆకళింపు చేసుకొని, ఆ అధికా రులు పాలకుల వద్దకు నిర్భయంగా తీసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తుండే చిత్తశుద్ధి కలిగిన రాజకీయ నాయకుడు. సిపిఎం శాసనసభా పక్ష నేతగా పనిచేసిన నర్రా రాఘవరెడ్డి నాల్గవ తరగతి వరకు మాత్రమే విద్యా భ్యాసం చేసినా, బాల్యం నుండే విప్లవ భావజాలాన్ని ఒంటబట్టించు కున్నారు. 1945 ప్రాంతంలో మజ్దూర్ యూనియన్ కమ్యూ నిస్టులో చేరిన నర్రా ఇల్లు విడిచి ముంబయికి వెళ్లి అక్కడ కూలీగా పనిచేస్తు కార్మిక హక్కుల కోసం పోరాడి కార్మిక నేతగా గుర్తింపు సాధించారు. తల్లి మరణంతో తిరిగి ఏనిమిదేళ్లకు స్వగ్రామానికి చేరుకున్న నర్రా 1950లో సిపిఐ పార్టీ సభ్యుడిగా చేరారు. కళాకారుడిగా, జానపద సంభాషణలు, చతురోక్తులు, సామెతలు, పిట్టకథలతో అనర్గళంగా మాట్లాడే నర్రా మాటలకు గ్రామీణులు ఆకర్షితులై ఆయనను అనుసరించారు. 1950లో సిపిఐ జిల్లా కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన నర్రా 1959లో వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో చిట్యాల మండలం శివనేనిగూడెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 1964 ఎన్నికల్లో తిరిగి సర్పంచ్‌గా గెలిచిన నర్రా మరోసారి జడ్పీలో ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 1967లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా నకిరేకల్ శాసన సభ నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మపై గెలిచి తొలిసారి శాసన సభలో అడుగుపెట్టారు. 1972లో జరిగిన ఎన్నికల్లో నకిరేకల్ స్థానం నుండి పోటీచేసిన నర్రా కాంగ్రెస్ అభ్యర్థి ఎం.కమలమ్మ చేతిలో ఓటమి పాలయి, 1978, 1983, 1985, 1989, 1994 ఎన్నికల్లో వరుసగా ఐదు సార్లు నకిరేకల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నర్రా రాఘవరెడ్డి 1924 సంవత్స రంలో చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా కమలమ్మ – రాంరెడ్డిలకు దంపతు లకు జన్మించారు. చిరు ప్రాయం లోనే తల్లి కమలమ్మ మరణించడం, తండ్రి పెంపకానికి దూరమై, పెద నాయన నర్రా వెంకటరామిరెడ్డి వద్ద పెరగడం, వెంకట రామిరెడ్డి చనిపోయాక మళ్లీ కన్న తండ్రి రాంరెడ్డి దగ్గరే ఉండాల్సి రావడం, పరిస్థితుల ప్రభావం వల్ల బతుకు దెరువునెతుకుంటూ ఊరొదిలి బొంబాయికి వలస వెళ్లారు. బొంబాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొని, బట్టల మిల్లులో కార్మికుడుగా చేరారు. కార్మికులకు కనీస హక్కులేని కాలమది. కంపెనీ యాజమాన్యం కార్మికుల కష్టాలు ఆలకించని పరిస్థితులుండేవి. కార్మికుల బాధలు తీర్చడానికి కమ్యూనిస్టు పార్టీకి అనుబంధంగా 'లాల్‌బావుటా' బలమైన కార్మిక సంఘంగా పనిచేసేది. అందులో సభ్యుడుగా చేరిన నర్రా చురుకైన పాత్ర పోషించారు. కంపెనీలు మూతపడడం... 8 ఏళ్ల తర్వాత నర్రా తిరిగి సొంత ఊరొచ్చారు. బొంబాయిలో లాల్‌బావుటాలో పనిచేస్తున్న రోజుల్లోనే కమ్యూనిస్టు సిద్ధాంత పరిజ్ఞానాన్ని జీర్ణించుకున్న నర్రా జిల్లాకు వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 1949లో వట్టిమర్తి గ్రామంలో యువజన సంఘం స్థాపించి అధ్యక్షులుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ కొరియర్‌గా పనిచేశారు. 1950లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత తాలూకా కమిటీ సభ్యునిగా ఎన్నికై ప్రజల, కార్యకర్తలతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నారు. జిల్లాకు వచ్చాక గ్రామాల్లో క్షేత్ర స్థాయి కార్యకర్తగా పనిచేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత కలిగిన నర్రా సిపిఎంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారు. సర్పంచ్ మొదలుకుని శాసన సభసభ్యుని వరకు అనేక పర్యాయాలు గెలుపొంది ప్రజల వాణిని చట్ట సభల్లో వినిపించారు. ప్రజా ఉద్యమ నిర్మాతగా, ప్రజా ప్రతినిధిగా,పాలక వర్గాలకు జంకు పుట్టించారు. శాసనాల రూపకల్పన, వాటి అమలులో జరుగుతోన్న తప్పిదాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వ ప్రతినిధులు, అధికారు లకు దిశా దశ నిర్దేశించిన సందర్భాలనేకం ఉన్నాయి. నర్రా రాఘవరెడ్డి యాభై ఏళ్ల ప్రజా జీవితంలో ప్రజలకు బహుముఖ సేవల్ని అందించారు. 1950 నుంచి సిపిఐ పార్టీ సభ్యునిగా కార్యకర్తగా, కళాకారుడుగా సుపరిచితుడే. అంతరంగిక సమస్యలతో పాటు సైద్ధాంతిక విభేదాలతో కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత సిపిఎం విధానాలను ముందుకు తీసుకు పోవాలని నర్రా పార్టీలో క్రియా శీలకంగా పనిచేశారు.మళ్లీ 1968లో మొదలైన ఉగ్రవాద చీలికను సైతం ఎదుర్కోవడంలో నర్రా ఎంతో కృషి చేశారు. ఉగ్రవాదం వైపు వెళ్లిన కార్యకర్తల్ని మళ్లీ పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నించారు. ఈ ప్రభావంతోనే 1972లో పార్టీ ఓటమి పాలైనా నిరాశకు గురికాలేదు. 1973లో బీబీనగర్–నడికుడి రైలు మార్గం విస్తరణకు కృషి చేశారు. ఎమర్జెన్సీ తర్వాత ఎమ్మెల్యేగా 1977లో గెలుపొందిన నర్రా శాసన సభలో ప్రజల, పార్టీ వాణిని వినిపించారు. సిపిఎం శాసన సభా పక్ష నేతగా, ఉప నేతగా పలు పర్యాయాలు పనిచేశారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరుపై అనేక విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాజెక్టుల, పథకాల రూపకల్పనలో ప్రభుత్వానికి నర్రా పలు సలహాలు, సూచనలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుబడ్డారు. పార్టీ నిర్మాణంలో కృషి చేస్తునే శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. ప్రజా ప్రతినిధిగా పార్టీ నాయకునిగా పనిచేయడంతో పాటు ప్రజా సంఘాల నిర్మాణానికి పాటు పట్టారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా నర్రా ఎన్నికై ఎక్సైజ్ విధానానికి, కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి గుర్తింపు తెచ్చారు. గ్రామ సేవకుల సంఘాన్ని జిల్లాలో ఏర్పాటు చేసి రాష్ట్ర ఉద్యమంగా తీర్చిదిద్దడంలో నర్రా పాత్ర ఎంతో ఉంది. చేనేత కార్మికులసమస్యలపై కూడా అనేక పోరాటాలు సాగాయి. వాటికి నర్రా నాయకత్వం వహించి సంఘాన్ని గుర్తింపులోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. పార్టీ జిల్లా, నకిరేకల్ కార్యాలయాల నిర్మాణా నికి కృషి చేశారు. గొల్లసుద్దుల – పిట్టల దొర ఇలా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజల ఆదరణ పొందారు. సులభతరమైన సామెతలు– పొడుపు కథలు చెప్పి ప్రజల్ని అలరింప జేసేవారు. అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందుతూ ఏప్రిల్ 9, 2015 న మృతి చెందారు.

# అసమాన ప్రతిభాశాలి రాహుల్ సాంకృత్యాయన్

రాహుల్ సాంకృత్యాయన్ (1893 ఏప్రిల్ 9 – 1963 ఏప్రిల్ 14) అసమాన ప్రతిభాశాలి, ఆయన మేధస్సును కొలవడానికి ఏ కొలబద్ద సరి పోదంటే అతిశయోక్తి కాదేమో. కాలాలకు అతీతంగా యావత్ ప్రపంచ చరిత్రలోనే స్వయం కృషితో మహా పండితుడైన వ్యక్తి మరొకరు లేరని మేధావులు భావించడాన్ని బట్టి ఆయన ప్రతిభ తేటతెల్లం అవుతున్నది. ముప్పైకి పైగా భాషలు, వాటి యాసలు నేర్చుకుని అధికారికంగా చదువుకోక పోయినా విశ్వ విద్యాలయాల్లో బోధించే స్థాయికి ఎదగడాన్ని బట్టి ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాహుల్ సాంకృత్యాయన్ నిరంతర లోకసంచారిగా పేరొంది, 45 సంవత్సరాల పాటు యాత్రలలోనే గడిపారు. లోతైన తాత్త్విక చింతన కలిగిన సాంకృత్యాయన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి బౌద్ధ భిక్షువుగా మారి అనంతరం మార్క్సిస్ట్ సోషలిస్టుగా పరివర్తన చెందారు. సాంకృత్యాయన్ భారత జాతీయోద్యమంలో కూడా కృషి చేశారు. జాతీయోద్యమానికి అనుకూలంగా, బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రచనలు, ప్రసంగాలు చేసినందుకు 3సంవత్సరాల కారాగార శిక్షను అనుభవించారు. 1940వ దశకం ప్రారంభంలో ఆయన పూర్తిగా భౌతికవాద భావాలను స్వీకరించి, కమ్యూనిస్ట్ పార్టీలో సభ్యునిగా చేరి, జీవితాంతం కమ్యూనిస్ట్‌గా ఉన్నారు. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షునిగా ఆయన అనేక రైతు పోరాటాలకు నాయకత్వం వహించారు. పురాతన బౌద్ధ గ్రంథాలను వెలికితీసి, వాటిని అనువాదం చేసి, ప్రపంచానికి తెలియపరచటంలో రాహుల్ అపారమైన కృషిని బౌద్ధులు ఎంతో విలువైనదిగా గుర్తించారు. యునై టెడ్ ప్రావిన్సెస్ (యూపీ) రాష్ట్రంలోని అజామ్‌గఢ్ జిల్లాలో 1893 ఏప్రిల్ 9లో సనాతన ధర్మాన్ని పాటించే బ్రాహ్మణ కుటుంబంలో కేదార్‌నాథ్ పాండే జన్మించారు. బౌద్ధాన్ని స్వీకరించాక, తన పేరును రాహుల్ సాంకృత్యాయన్‌గా మార్చుకున్నారు. ప్రాథమిక విద్య ఉర్దూ మాధ్యమంలో చదివారు. తొమ్మిదేళ్లప్పుడే ప్రపంచం ఏమిటో చూడాలని ఇంట్లోంచి పారిపోయాడు సాంకృత్యాయన్. 8వ తరగతితోనే అతని చదువు ఆగిపోయింది.

కాశీ విద్యాపీఠ్‌లో సంస్కృతం నేర్చుకున్నాడు. ఆర్యసమాజంలో చేరి హిందూమత వ్యాప్తికి కొన్నాళ్లు కృషి చేశాడు. ఆయన నిత్యసంచారిగా వేలాది కిలోమీటర్లు కాలినడకన చుట్టివచ్చారు. మూడు బౌద్ధ వేదాలనూ జీర్ణించుకుని త్రిపిటకాచార్య అయ్యారు. టిబెట్, శ్రీలంక, ఇరాన్, చైనా, అప్పటి సోవియట్ రష్యా... ఎక్కడ తిరిగితే అక్కడి భాష నేర్చుకున్నారు. అరబిక్, భోజ్‌పురి, ఫ్రెంచ్, హిందీ, కన్నడం, మైథిలి, నేపాలీ, పాళీ, పర్షియన్, రష్యన్, రాజస్థానీ, సింహళీస్, తమిళం, ఉర్దూ లాంటి భాషలు అవలీలగా ఆయన నేర్చుకుని పట్టు సాధించారు. పదమూడో శతాబ్దంలో నలంద, విక్రమశిల విశ్వవిద్యాలయాలను భక్తియార్ ఖిల్జీ ధ్వంసం చేసినప్పుడు బౌద్ధ భిక్షువులు పవిత్రమైన గ్రంథాలతో పారి పోయారనీ, ఆ విలువైన సంస్కృత పుస్తకాల్ని టిబెట్‌లోని ఆరామాల్లో భద్రపరిచి వుంచారనీ ప్రచారంలో ఉంది. అయితే, ఆరు వందల ఏళ్లుగా వాటిల్లో ఏముందో చూసినవారు లేరు. సాంకృత్యాయన్ వాటికోసం అన్వేషిస్తూ, దారి కూడా సరిగాలేని కొండల్లో నడుస్తూ, కాశ్మీర్, లడఖ్, కార్గిల్ మీదుగా టిబెట్ వెళ్లారు. అక్కడ పుస్తకాలైతే లభించాయిగానీ అవి సంస్కృతంలో లేవు. అన్నీ భోటి భాషలో ఉన్నాయి. రాహుల్ కంచర గాడిదల మీద వాటిని తరలించు కొచ్చారు. ఆ గ్రంథాలన్నీ పాట్నా మ్యూజియంలో ఉన్నాయిప్పుడు. మరో మూడుసార్లు టిబెట్ వెళ్లి, టిబెటన్ నేర్చుకుని, దాని వ్యాకరణ పుస్తకాలు రాశారు. టిబెటన్–హిందీ నిఘంటువు కూర్చారు. నాటి సోవియట్ యూనియన్‌లోని అనేక రిపబ్లిక్కులలో ఆయన విస్తృతంగా పర్యటించి, సంస్కృతం, పాళీ భాషలో లిఖించబడిన అనేక శాసనాలను, రాతి ఫలకాలనూ కనుగొన్నారు. భారతదేశంలోనూ, నేపాల్, హిమాలయ సానువులలోనూ, టిబెట్ లోనే కాకుండా ఆయన మంగోలియా, ఆఫ్ఘనిస్తాన్ ఆదిగా అనేక దేశాలలో విస్తృతంగా పర్యటించాడు. తన యాత్రలో భాగంగా అరుదైన కాన్జూర్, టాన్జూర్, గ్రంథాలను కొన్నాడు 130 వర్ణ చిత్రాలు 1600 కు పైగా వ్రాత ప్రతులు సేకరించారు. యాత్రికుడు యుఎాన్ త్సాంగ్ తర్వాత ఇంత భారీగా సేకరించిన వారెవరు లేరని చరిత్ర కారుల అంచనా. 70 సంవత్సరాల వయస్సులో మరణించే సమయానికి, ఆయన దాదాపు 140 పుస్తకాలు రాశారు. జీవితంలో మొత్తం జ్ఞాపకశక్తిని కోల్పోయారు. వందలాది పుస్తకాలు కూడా కంఠోపాఠంగా కలిగిన మహా జ్ఞాని, విజ్ఞాన ఖని చివరి రోజుల్లో తన పేరేమిటో తనే చెప్పుకోలేని మతిమరుపు లోకి జారి పోయారు. 1963 ఏప్రిల్ 14లో శ్రీలంకలో ఆచార్యుడుగా పనిచేస్తూ, ఆయన అంతిమ శ్వాస విడిచారు. ఆయన స్మృతి చిహ్నం డార్జిలింగ్ నగరంలో బౌద్ధమత పద్ధతిలో నిర్మించబడింది. 1958లో సాహిత్య అకాడమీ పురస్కారం, 1963లో పద్మభూషణ్ బిరుదులు ఆయనకు లభించాయి.

## ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ

ఏలూరు, ఏప్రిల్ 8, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న కీలక నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా దిగుమతులపై సుంకాలను 3% నుండి 26% వరకు పెంచడంతో, ఏపీ నుంచి ఎగుమతి అయ్యే వనామీ రొయ్యల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీని ప్రభావంతో రూ. లక్ష విలువైన రొయ్యలు ఇప్పుడు లక్షా 26 వేలు ఖర్చవుతుండగా, రవాణా, ప్యాకింగ్ తో కలిపి మొత్తం ఖర్చు 50% పెరిగిపోయింది.ఇక ఎగుమతి దారులు ధరలు కేజీకి రూ. 30 నుంచి 50 వరకు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో 100 కౌంట్ రొయ్య ధర రూ. 250 ఉండగా, ఇప్పుడు అది రూ. 210కి పడిపోయింది. ఈ నెల 9వ తేదీ నుంచి అమెరికా సుంకం అమల్లోకి రానుంది. ఏటా ఏపీ నుంచి 17.2 లక్షల టన్నుల వనామీ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతుండగా, ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రోజుకు 2 వేల టన్నులు వెళ్తున్నాయి.రైతుల ఆందోళనల నేపథ్యంలో, సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాశారు. రొయ్యలపై సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. మత్స్యరంగం ఏపీ జీడీపీలో 11% వాటాతో కీలకంగా ఉందని, ఈ సంక్షోభ సమయంలో రైతులకు అండగా ఉండాలని ఆయన లేఖలో వివరించారు. అధిక సుంకాల వల్ల విదేశీ ఆర్డర్లు రద్దవుతుండటంతో పాటు, గిడ్డంగుల్లో నిల్వ స్థలాలు కూడా లేవని ఆయన వెల్లడించారు.ఇక కేంద్రం ఆక్వా రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ భరోసా ఇచ్చారు. అయితే, రైతులు ఇబ్బందుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వ్యాపారవర్గాలే ధరలు కుదించే సిండికేట్‌గా మారారని ఆరోపిస్తూ, రైతులకు అండగా పోరాడతామని స్పష్టం చేశారు.

ప్రభుత్వమే దోచుకుంటుంది...

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ ప్రశ్నించారు. 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200– రూ.210కి పడిపోయిందని చెప్పారు.చంద్రబాబు నాయుడు ఆక్వారంగం తీవ్ర సంక్షోభంలో ఉంటే నిద్రపోతున్నారా? అమెరికా టారిఫ్‌ల దెబ్బ ఒకటైతే, ఆపేరు చెప్పి మీ పార్టీకి చెందిన వ్యాపారులంతా సిండికేట్ అయి రైతులను దోచుకుతింటుంటే ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? రోజు రోజుకూ ధరలు పతనం అవుతున్నా ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?ప్రభుత్వ స్థాయిలో ఒక రివ్యూ చేసి, గట్టి చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు? రైతులంతా గగ్గోలు పెడితే, మీడియా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తే కేంద్రానికి ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం? ఇక ప్రభుత్వం ఉండీ ఏం లాభం? 100 కౌంట్ రొయ్యల ధర అకస్మాత్తుగా రూ.280 నుంచి దాదాపు రూ.200– 210కి పడిపోయింది. ఈ ధరలు ఇంకా తగ్గుతున్నా, క్రాప్ హాలిడే తప్ప వేరే మార్గం లేదని రైతులు కన్నీళ్లు పెడుతున్నా ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ధాన్యం, పత్తి, పొగాకు, మిర్చి, కంది, పెసలు, మినుము, అరటి, టమోటా ఇలా ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. దళారులు రైతుల కష్టాన్ని దోచుకుతింటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యలను ప్రస్తావిస్తే మీ ప్రభుత్వం ఎదురుదాడి చేసి తప్పించుకుంటోంది తప్ప ఎక్కడా బాధ్యత తీసుకోవడంలేదు. ఇప్పుడు ఆక్వా విషయంలోనూ అంతే.ఎగుమతుల్లోనూ, అలాగే విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించడంలోనూ రాష్ట్ర ఆక్వారంగం దేశంలోనే నంబర్ వన్. అలాంటి రంగాన్ని మరింతగా ఆదుకోవడానికి ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీని మా హయాంలో ఏర్పాటు చేశాం. ఆక్వా సీడ్, ఫీడ్ ధరలను నియంత్రించడంతోపాటు నాణ్యత పాటించేలా ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చాం. సిండికేట్‌గా మారి దోపిడీచేసే విధానాలకు చెక్ పెడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రొయ్యలకు ధరలు నిర్ణయించాం.కొవిడ్ సమయంలో దాదాపు ఐదేళ్ల క్రితం 100 కౌంట్‌కు, ఆ రోజుల్లో కనీస ధరగా రూ.210లు నిర్ణయించి రైతులకు బాసటగా నిలిచాం. మూడుసార్లు ఫీడ్ ధరలు తగ్గించాం. ఇప్పుడు ఫిష్ ఆయిల్, సోయాబీన్ సహా ముడిసరుకుల దిగుమతులపై సుంకం దాదాపు 15% నుంచి 5% తగ్గినా ఈ కూటమి ప్రభుత్వంలో ఫీడ్ ధరలు ఒక్కపైసా కూడా తగ్గలేదు. మేం ఏర్పాటు చేసిన నియంత్రణ బోర్డు అందుబాటులో ఉన్నాసరే రేట్లు తగ్గడంలేదు.గతంలో చంద్రబాబు హయాంలో ఆక్వాజోన్ పరిధిలో కేవలం 80–90వేల ఎకరాలు ఉంటే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ జోన్ పరిధిలోకి 4.22 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. ఆక్వా రంగంలో మొత్తం 64వేల విద్యుత్ కనెక్షన్లు ఉంటే అందులో జోన్ పరిధిలో ఉన్న 54వేల కనెక్షన్లకు రూ.1.50కే యూనిట్ కరెంటు అందించాం. దీనికోసం రూ.3,640 కోట్లు సబ్సిడీ కింద ఖర్చుచేశాం. ఆక్వాజోన్స్‌లో ఉన్న ఆర్బీకేల్లో ఫిషరీస్ గ్రాడ్యుయేట్లను ఆక్వా అసిస్టెంట్లుగా నియమించి రైతుకు చేదోడుగా నిలిచి, ఎప్పుడు సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపించాం. ఇప్పుడు ఆర్బీకే వ్యవస్థను నాశనం చేసి, అత్యధికంగా ఆర్జిస్తున్న రంగాన్ని దెబ్బతీస్తున్నారు.చంద్రబాబు.. ఇప్పటికైనా కళ్లు తెరవండి. వెంటనే రొయ్యలకు ధరలు ప్రకటించి, ధరల పతనాన్ని అడ్డుకోండి. అమెరికా టారిఫ్‌ల పేరుతో రైతుల్ని దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఈ టారిఫ్‌లు అన్నవి కేవలం మన దేశానికి మాత్రమే పరిమితమైనవి కావు, ఇక ముందుకూడా ఇవి కొనసాగుతాయి. ఊరికే ఒక లేఖ రాసి చేతులు దులుపుకోవడం కాదు" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# మేటి గాయకులు ఏఎం రాజా

ఏ.ఎం.రాజా పేరు ఈ తరానికి అంతగా తెలియక పోవచ్చు. ఒకనాడు దక్షిణ భారత సినీ నేపథ్య గాయకుడుగా, అలనాటి కథానాయకులకు అందరికి తన మధురమైన గొంతును అందిం చారు. కేవలం పాటలతో సినిమాల విజయవంతానికి చేయూత అందించారు. హిందీలో మొట్ట మొదట ప్లేబాక్ పాడిన దక్షిణ దేశ గాయకుడైన ఘనత ఎ.ఎం. రాజాదే. బహుత్ దిన్ హుయె (1952)లో పాడారు. తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటుడు, ఏ.యం.రాజా 1950వ దశకంలో తమిళ, తెలుగు సినిమా రంగాలలో విశిష్టమైన నేపథ్య గాయకులు, సంగీత దర్శకులు, నటులు. రాజా కంఠస్వరం ప్రత్యేకమైనది. ఎక్కడ వినబడినా గుర్తించడం కష్టం కాదు. కాని అనుకరించడం మాత్రం సులభం కాదు. రాజా గళంలో ఒక వినూత్నమయిన సౌకుమార్యం, మార్దవం, మాధు ర్యం ఉండేది. ఆ ప్రత్యేకత వల్లనే సినిమారంగంలో రాజా మెల్లమెల్లగా పైకెదిగారు. ఆయన సంగీత దర్శకత్వంలో ప్రాధాన్యత మెలడీకే ఇచ్చే వారు. రాసిలో తక్కువైనా వాసిలో ఏమాత్రమూ తక్కువ కానివి రాజా పాటలు. ఏ. ఎం. రాజాగా సుప్రసిద్ధులైన ఏమల మన్మథరాజు రాజా 1929 సంవత్సరం జూలై 1వ తేదీన చిత్తూరు జిల్లాలోని రామచంద్ర పురంలో మన్మథరాజు – లక్ష్మమ్మ దంపతులకు పుట్టారు. పచ్చయప్ప కళాశాల నుండి 1951లో బీ. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. కళాశాలలో చదివేటప్పుడే ఎన్నో పాటల పోటీలలో పాల్గొని బహుమతులను పొందారు. మాస్టర్ నటరాజన్ వద్ద సంగీతా భ్యాసం పొందారు. రాజా స్వంతగా రాసి స్వరపరచిన రెండు పాటలను హెచ్.ఎం.వీ రికార్డు చేశారు. ఈ పాటలు ఆకాశవాణి 1951లో తరచూ ప్రసారం చేసేది. ఆయన పాడిన మొదటి రికార్డు 'ఎంత దూర మీ పయనం'. ఈ పాటలను విన్న జెమినీ స్టూడియో అధినేత వాసన్ తాను తమిళంలో నిర్మిస్తున్న సంసారం చిత్రంలో రాజాను పాడమన్నారు.తమిళంలో సుసర్ల దక్షిణామూర్తి దర్శకత్వంలో సంసారం, సంసారం అనే పాట (తెలుగులో దీనిని ఘంటసాల పాడారు) రాజా పాడిన మొట్టమొదటి సినిమా పాట. తెలుగు లో ఆయన పాడిన మొదటి పాటలు 'ఆకలి' 'ఆదర్శం', 'సంక్రాంతి' (1952) చిత్రాలలోనివి. కానీ గాయకుడిగా గుర్తింపు పొందింది పక్కింటి అమ్మాయి (1953) సినిమాలో పాడిన పాటలతో. రాజా సరదాగా నటించి, పాడిన హాస్యరస చిత్రం పక్కింటి అమ్మాయి. చిత్రంలోని గీతాలు హాయి గొలిపే లలిత గాన మాధు ర్యానికి సంకేతాలుగా నిలిచా యి. అమర సందేశం గీతాలు కూడా రాజా శక్తిని నిరూపించాయి. శోభ, పెళ్ళి కానుక చిత్రాలకు, మరికొన్ని తమిళ చిత్రాలకు ఏ.యం.రాజా సంగీత దర్శకత్వం వహించారు. అన్ని భాషలలో పాడుతున్నా, తెలుగు తమిళ సినిమాలలోనే రాజా ఎక్కువగా పాడేవారు. ఆ సమయంలోనే ఎం. జీ. రామ చంద్రన్ నటించిన 'జెనోవా' చిత్ర నిర్మాణ సమయంలో పీ. జీ. కృష్ణవేణిని (జిక్కీ గా మనకు చిరపరిచితం ఆమె గాత్రం) చూడడం తటస్థించింది. ఇద్దరూ కలిసి సినిమాలలో యుగళ గీతాలు పాడేవారు. అలా ఆ పరిచయం ప్రేమగా మారింది. ఆ ప్రేమ అలా పెరిగి పాటలలోనే కాకుండా జీవితంలో కూడా భాగస్వాము లయ్యారు. రాజా సంగీత జీవితపు ఆరంభ దశలో అతనికి ఎక్కువ ఖ్యాతిని తెచ్చినవి మూడు చిత్రాలు – ప్రేమలేఖలు (1953), అమర సందేశం, విప్ర నారాయణ (1954). విప్రనారాయణ లోని చూడుమదే చెలియా' లాంటి, పాటలు ఇప్పటికీ ఏమాత్రం వన్నె తగ్గనివే. సుశీలతో పాడిన మిస్సమ్మ (1955) చిత్రంలోని బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే ఒక మరపు రాని పాట. సంగీత ప్రధానమైన 'అమర సందేశం'లో ముఖ్యంగా చెప్పుకోవలసినవి ఆయన పాడిన రెండు సోలోలు: మధురం మధురం మనోహరం, ఆనతి కావలెనా గానానికి సమయము రావలెనా ఏనాటికీ మరిచి పోలేనివే..బంగారు పాప(1954), భాగ్యరేఖ(1957) చిత్రాలలో రాజా పాడిన పాటలు కూడా తీపి గుర్తులే. నేనూ ఒక మనిషినా (మేలు కొలుపు, 1956), అందాల రాణీ వీరకంకణం, 1957), తానేమి తలంచేనో (దాంపత్యం, 1957), ప్రభూ తొలిసంజ (సిపాయి కూతురు, 1959). ఇలా 1953–57 మధ్య కాలంలో రాజా నక్షత్రంలా ఒక వెలుగు వెలిగారు. ముఖ్యంగా ఒక రెండు సంవత్సరాల పాటు (1953 – 55) ఘంటసాల కంటే రాజా గాత్రానికే నిర్మాతలు, సంగీత దర్శకులు ప్రాధాన్యతనిచ్చారు. మద్రాస్ ఫిల్మ్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజాను 1959లో అత్యుత్తమ సంగీత దర్శకునిగా గౌరవించింది. రాజా గాయకుడు దర్శకుడు మాత్రమే కాదు, ఒక నటుడు కూడా. పక్కింటి అమ్మాయి (1953) చిత్రంలో రాజా నటనను అందరూ మెచ్చుకొన్నారు. ఇందులో ఒక విచిత్రమేమంటే, ఇదే పాత్రను హిందీ చిత్రంలో (పడోసన్, 1968) గాయక దర్శకుడు కిశోర్ కుమార్ వేయగా, మళ్లీ తీసిన (1976) తెలుగు చిత్రంలో ఈనాటి గాయక దర్శకుడు బాలసుబ్రహ్మణ్యం పోషించారు. ఆయన కన్యాకుమారి జిల్లాలోని ఒక గుడిలో సంగీతకచ్చేరి చేసి తిరిగి వస్తుండగా తిరునల్వేలి జిల్లాలోని వల్లియూరులో జరిగిన రైలు ప్రమాదంలో 1989, ఏప్రిల్ 9న మరణించారు.

## నిర్లక్ష్యం అతివేగంగా డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్ ఘటనలో హోం గార్డ్ మృతి మియాపూర్ పరిధిలో సంఘటన

హైదరాబాద్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారికోసం స్పెషల్ డ్రైవ్ చేస్తున్న పోలీసులపైకి లారీ దూసుకొచ్చింది. విధినిర్వహణలో ఉన్న పోలీసులపై డ్రైవర్ లారీరని ఎక్కించాడు. ఈ సంఘటనలో ఇద్దరు పోలీసులకు హోం గార్డుకి గాయాలు అయ్యాయి. మియాపూర్ లో ఘటన జరిగింది. క్షతగాత్రులను ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ హోంగార్డు మృతి చెందాడు. ఇద్దరు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వైసీపీలో రెడ్డి నాన్ రెడ్డి వార్

విజయవాడ, ఏప్రిల్ 8 జగన్ ఎక్కడ మాట్లాడినా అతను నోట్లోంచి వచ్చే మాట నా ఎస్సీలు? నా బీసీలు. ఈ నా ఎస్సీలు నా బీసీలు డైలాగే మొన్నటి ఎన్నికల్లో జగన్ కొంపముంచింది. వైసీపీలో పేరుకి ఎస్సీలు, బీసీలు నామస్మరణ చేస్తారే తప్ప?. నడిపించేదంతా రెడ్లే. ఎవరు అవునన్నా కాదన్నా వైసీపీ రెడ్ల పార్టీయే. ఈ మాట బయట జనం మాట్లాడుకునేదే కాదు పార్టీలో కూడా అందరూ ఇదే మాట్లాడుకుంటూ ఉంటారు. ఇప్పుడు వైసీపీలో రెడ్డి నాన్ రెడ్డి వార్ రోజు రోజుకి ముదురుతోంది. పార్టీలో రెడ్లకు ప్రాధాన్యం తగ్గించకపోతే భవిష్యత్తు కష్టమవుతుందని ఓపెన్ గానే మిగిలిన కులాల వాళు మాట్లాడేసుకుంటున్నారు.2019?.24 మధ్య జగన్ పాలన అంతా రెడ్డి రాజ్యమే నడిచింది. ఓటమి తర్వాత పార్టీలో మిగిలిన కులాలు ఓపెన్ గానే రెడ్డి వ్యతిరేక స్వరం వినిపిస్తున్నాయి.ఏపీ రాజకీయాలను రెండు అగ్రకులాలు శాసిస్తున్నాఅనేది జగమెరిగిన సత్యం. వైసీపీ అంటే రెడ్ల పార్టీ. టిడిపి అంటే కమ్మ వాళ్ల పార్టీ.

దీనిలో మరో వాదనే లేదు. 2009లో పి అర్ పి?..2014లో జనసేన వచ్చినప్పుడు మాత్రమే కాపులకు కూడా ఒక పార్టీ ఉంది అని జనం మాట్లాడుకున్నారూ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాపులు పవన్ కళ్యాణ్ కోసం పూర్తిగా జనసేనతో నిలబడ్డారు. పవన్ కళ్యాణ్ కోసమే మూకుమ్మడిగా టిడిపికి కూడా ఓటు వేశారు. మనం ఎన్ని కబుర్లు చెప్పుకున్న ఏపీ రాజకీయాల్ని కమ్మ, రెడ్డి కులాలే ఈరోజుకి శాసిస్తున్నాయి. తెలుగుదేశం వ్యవహార శైలి వైసీపీకి భిన్నంగా ఉంటుంది. టిడిపి అధినాయకత్వం ఎప్పటికీ కమ్మ కులం చేతిలోనే ఉంటుంది. టిడిపి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ,చంద్రబాబు కుటుంబీకులే అవుతారు. అంతేకాక కమ్మ సామాజిక వర్గం ఒక ఓజోన్ లేయర్ లాగా టిడిపిని కాపాడుకుంటూ వస్తుంది. అయితే ఈ భావన ఎక్కడా కనిపించకుండా టిడిపి మొదటినుంచి బీసీలకు, ఇతర కులాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కలరింగ్ చూపిస్తుంది. అందుకే బీసీ కులస్థుడైన అచ్చం నాయుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా తెర పై పెడతారు. బీసీలకు ఎస్సీలకు పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యం ఇస్తున్నట్లే చూపిస్తారు. అంతేకాదు వాళ్ళకి సముచిత గౌరవం కూడా ఉంటుంది. అందువల్ల టిడిపిలో కుల పరమైన అసంతృప్తి సాధ్యమైనంత వరకు రాదు.వైసీపీ విషయానికొస్తే అలా ఉండదు. అది 100% రెడ్ల పార్టీ. ఎవరు ఎలా అనుకున్నా కూడా రెడ్ల కి అన్ని స్థాయిల్లోనూ ప్రాధాన్యం ఇస్తారు.పైకి మాత్రం జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు అని గట్టిగా అరుస్తుంటాడు. ఆ పార్టీలో ఎస్సీలు, బీసీలు నిర్ణయాత్మక శక్తి కానే కాదు. జగన్ సీఎం గా ఉన్నప్పుడు ఐదుగురు డమ్మీ డిప్యూటీ సీఎం లను పెట్టాడు. ఎస్సీలు ,బీసీలు, ఎస్సీలకు ప్రాధాన్యమిస్తూ డిప్యూటీ సీఎం పదవులు వాళ్ల కేటాయించాడు. కానీ వాళ్లు పూర్తిగా డమ్మీలనే విషయంబయట అందరికీ తెలుసు. అసలు రాజ్యాంగంలోనే లేని డిప్యూటీ సీఎం ఏ కులం వాడికి ఇచ్చినా ఒకటే. ఆ పోస్టుకి ప్రత్యేకంగా పవర్స్ ఉండవు. అది అందరిలాంటి మంత్రి పదమే.ఇక వైసీపీలో రెడ్ల ఆధిపత్యం ఎలా ఉంటుంది అనడానికి ఆ పార్టీలో రీజనల్ ఇన్చార్జిల నియామకమే ఒక ఉదాహరణ. పార్టీకి జగన్ మోహన్ రెడ్డి సెంటర్ పోల్ అయితే నాలుగు స్తంభాలాగా విజయ సాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహరించేవారు. ఉత్తరాంధ్రాకి ఇన్చార్జిగా జగన్?. విజయ్ సాయి రెడ్డిని నియమించాడు. అలాగే రాయలసీమకి ఇంచార్జిగా సజ్జల ఉండేవాడు. కోస్తా జిల్లాలకు మిధున్ రెడ్డి ఇన్చార్జిగా ఉండేవాడు. అసలు విజయసాయిరెడ్డి అనే వ్యక్తికి ఉత్తరాంధ్రకి సంబంధం ఏమిటో ఎవరికి తెలియదు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నన్నాళ్ళు విజయ్ సాయి రెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాలకు ముఖ్యమంత్రి లా వ్యవహరించాడు.ప్రతి వ్యాపారంలో, రియల్ ఎస్టేట్లో ఆయన వేలు పెట్టాడు. ఉత్తరాంధ్రని అల్లకల్లోలం చేసి వదిలిపెట్టాడు. అక్కడ వైసీపీ దారుణ ఓటమికి విజయ్ సాయి రెడ్డి ప్రధాన కారణం. ఇక మిధున్ రెడ్డికి కోస్తా జిల్లాలకి ఏ సంబంధము ఎవరికీ అర్థం కాదు. సాయిరెడ్డి అంతా అల్లకల్లోలం చేయకపోయినా మిథున్ రెడ్డికి కోస్తా జిల్లాల పాలిటిక్స్ అసలు అర్థం కాలేదు. కోస్తా జిల్లాల్లో మిధున్ పూర్తిగా వైఫల్యం చెందాడు. ఇక సజ్జల రాయలసీమ వ్యవహారాలను పట్టించుకున్నదే లేదు. ఆయన నెంబర్ 2 లా వ్యవహరించి మొత్తం పార్టీని ముంచాడు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో మిగిలిన రెడ్లు అంతా సామంత రాజుల్లా వ్యవహరించారు. చివరికి ఓటమి తర్వాత కూడా మళ్లీ సాయిరెడ్డి నేను తీసుకెళ్లి ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టాడు జగన్. ఆ ప్రాంతం నాశనం అయిన?.. తన పార్టీ నాశనం అయిన కూడా సాయిరెడ్డి పై మమకారం పోలేదు జగన్ రెడ్డికి. సాయి రెడ్డి నిష్క్రమణ తర్వాత జ్ఞానోదయం అయ్యింది.చివరికి కాపు కులస్థుడైన కురసాల కన్నబాబుని ఇప్పుడు ఉత్తరాంధ్రకి ఇంచార్జిగా పెట్టారు. ఇది కేవలం ఉత్తరాంధ్రకి సంబంధించిన వ్యవహారమే కాదు పార్టీలో ఇప్పటికీ రెడ్ల హవాయే నడుస్తుందని మిగిలిన కులాల నాయకులు అంతర్గతంగా ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. పేరుకి ఎస్సీలు, బీసీలు అని నినాదాలు చేసినప్పటికీ పెద్ద పోస్టులన్నిటిలోనూ రెడ్లే ఇప్పటికీ వైసీపీలో చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా జగన్ చుట్టూ రెడ్లే ఉండేవారు. ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ అనిల్ రెడ్డి వీళ్లు జగన్ చుట్టూ దడి కట్టేవారు. బొత్స సత్యనారాయణ, ధర్మాన, కారుమూరి నాగేశ్వరరావు, దాడిశెట్టి రాజా, పేర్ని నాని, గుడివాడ నాని లాంటి వాళ్లకు సెకండ్ ప్రయారిటీ మాత్రమే దక్కేది. జగన్ ఆర్థిక వ్యవహారాలని పూర్తిగా రెడ్లు మాత్రమే హ్యాండిల్ చేసేవాళ్లు. చివరికి లిక్కర్ స్కామ్ లో కూడా రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించాడు.వైసీపీలో రెడ్ల ఆధిపత్యం? ప్రభావం ఎంతగా ఉంటుందంటే మొన్నటి ఎన్నికల్లో రాయలసీమలో 54 అసెంబ్లీ సీట్లు ఎక్కడ ఒక్క బలిజ కి కూడా సీట్ ఇవ్వకుండా ధైర్యంగా, మొండిగా బరిలోకి దిగాడు జగన్. అదేమని అడిగితే బలిజలు ఈసారి మనకు ఎలాగూ ఓటు వేయరు. కనుక వాళ్లకి టికెట్ ఇచ్చి వృధా అని నిర్మొమాటంగా చెప్పేసాడు జగన్. ఇక జగన్ హయాంలో పార్టీలో రెడ్లే ఎక్కువగా సంపాదించారు. వ్యాపారాలు కూడా భారీగానే చేశారు. విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, మిధున్ రెడ్డి, సుబ్బారెడ్డి ఐదేళ్లలో ఒక్కరోజు కూడా వృధా చేయకుండా కుమ్మి పడేశారు. సాయి రెడ్డి విశాఖలో వ్యాపారాలు విస్తరించాడు. సజ్జల?. ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి తెలివిగా పైకి కనబడకుండా మైన్స్, ఎడ్యుకేషన్, స్కూల్స్, టాబ్స్ ఇలాంటి వాటిలో కోట్లు కొట్టేశారు. ఇక లిక్కర్ స్కామ్ మొత్తం మిథున్ రెడ్డి కనుసన్న లోనే జరిగింది. సుబ్బారెడ్డి ఆయన కుమారుడు కాకినాడ సీ పోర్టు, ఎస్సీ జడ్ లో వాటాలు కొట్టేశారు. మిగిలిన కులాల నాయకులకు అవినీతిలో కూడా ఎక్కడ జోక్యం చేసుకోకుండా అడ్డుకున్నారు.ఇప్పుడు అధికారం పోయాక దీనిపై బాగా చర్చ జరుగుతుంది. పార్టీలో రెడ్ల ఆధిపత్యం ఏమాత్రం తగ్గలేదు. మిగిలిన కులాల వాళ్లందర్నీ ప్రెస్ మీట్ లకి, ధర్నాలకి, ఆందోళనలకు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ఇప్పటికీ జగన్ తో క్లోజ్ డోర్ మీటింగ్స్ లో మాట్లాడుకునేది రెడ్లే అని పార్టీలోనే బహిరంగంగా చెప్పుకుంటూ ఉంటారు.ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన కులాల వాళ్ళు పార్టీలో ఉండాలా వెళ్లిపోవాలా అని చర్చించే నాయకులు లేకపోలేదు.

టిడిపిలోకి వెళ్తే అక్కడైనా కమ్మ ఆదిపత్యమే కదా?. లోకి వెళ్దాం అంటే అది భవిష్యత్తు లేని పార్టీ?. తిట్టుకుంటూనో తుమ్ముకుంటునో వైసీపీలోనే ఉండాలా? లేక నిత్యం నిరసన గళం వినిపిస్తూ ఉండాలా అనే మీ మాంసలో కొట్టుమిట్టాడుతున్నారు వైసీపీలో మిగిలిన కులాల నేతలు.

# నెట్‌వర్క్ ఆస్పత్రులో ఆరోగ్య శ్రీ సేవలు బంద్

విజయవాడ, ఏప్రిల్ 8, ఏపీలో ఆరోగ్య శ్రీ సేవలు పూర్తిగా పడకేశాయి. ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.3500కోట్లకు చేరడంతో సేవల్ని నిలిపివేస్తున్నట్టు ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల సంఘం ఆశా ప్రకటించింది. ఆరోగ్య శ్రీ బకాయిల విడుదల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 26సార్లు లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.ఏపీలో ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం భారీగా బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో సేవల్ని నిలిపి వేస్తున్నట్టు ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆస్పత్రుల సంఘం - ఆశా గతనెలలోనే సమ్మె నోటీస్ ఇచ్చింది.కనీసం రూ.1500కోట్లు విడుదల చేస్తే కానీ సేవలు అందించలేమని తేల్చి చెప్పింది. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న బకాయిలతో పాటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సేవలకు రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకున్నాయి. ఇప్పటి వరకు 26 సార్లు ప్రభుత్వానికి నిధుల విడుదల కోసం లేఖలు రాసినట్టు ఆస్పత్రుల సంఘం చెబుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య శ్రీ స్థానంలో బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అమలు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అందించే చికిత్సలకు ధరలు తక్కువగా ఉన్నాయని ఆస్పత్రులు అభ్యంతరం చెబుతున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 6 నుంచి దశల వారీగా చికిత్సలు నిలిపివేస్తున్నారు.ప్రైవేట్ ఆస్పత్రల్లో ఆరోగ్య శ్రీ ఓపీలు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సేవల్ని నిలిపివేశారు. దాదాపు మూడు నెలలుగా ప్రైవేట్ ఆస్పత్రుల్లో అరకొరగా సేవలు అందిస్తున్నారు. ఆరోగ్య శ్రీ సేవల్ని ట్రస్టు ద్వారా కాకుండా బీమా కంపెనీల భాగస్వామ్యంలో అందించాలని ప్రభుత్వం భావిస్తోంది.బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం నుంచి ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు కింద అన్ని రకాల చికి త్సలు నిలిపివేస్తామని ఆస్పత్రుల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈవో రవి, అడిషనల్ సీఈవో న్ ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు.. ఆషా అధ్యక్షుడు డా. విజయ్ కుమార్, కార్యదర్శి అవినాశ్ ఇతర ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే ఉన్నారు.బిల్లులను త్వరితగతిన చెల్లించేందుకు ప్రయత్నిస్తున్నట్టు ట్రస్టు ప్రతినిధులు ఆస్పత్రుల యాజమాన్యాలకు వివరించారు. తాము ప్రభుత్వానికి ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసినా బిల్లుల చెల్లింపుల్లో పురోగతి లేకపోవడంతో విధిలేక సేవలను నిలిపి వేస్తున్నట్టు ఆషా కార్యదర్శి అవినాశ్ వివరించారు. తాము గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆశా తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత విడుదల చేసిన బకాయిలు కంటే నెట్వర్క్ ఆస్పత్రులు అందిం చిన వైద్య సేవల విలువ ఎక్కువగా ఉందని తెలిపింది. గతేడాది ఏప్రిల్లో చేసిన వైద్య సేవలకు ఇంత వరకూ పూర్తి చెల్లింపులు జరగలేదని పేర్కొంది.

# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవం పండుగ

కడప ఏప్రిల్ 8 ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో జరిగిన సమీక్షాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అయ్యాక దేవాదాయ శాఖ నుంచి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టీటీడీలో విలీనం చేశారని, అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీటీడీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు.2019లో కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిపించాలని, అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించాలని సీఎం భావించారని గుర్తు చేశారు.ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి సీఎం చంద్రబాబు వస్తున్నారని వెల్లడించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టీటీడీ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.కడప జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ, అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు.

కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కల్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదం కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రులకు జిల్లా కలెక్టర్, టీటీడీ జేఈవో, జిల్లా ఎస్పీ, టీటీడీ సీవీఎస్వోలు నివేదించారు.

# రాజధానికి మరో .4285 కోట్లు

విజయవాడ, ఏప్రిల్ 8, ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.4285 కోట్ల నిధులు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులు 25 శాతం విడుదల చేసింది. ఈ నిధులకు కేంద్రం వాటా రూ.750 కోట్లు కలిపి మొత్తం రూ.4285 కోట్లు ఇచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని సీఆర్డీఏ కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నిధులను విడుదల చేసింది.ప్రధాని మోదీ ఏపీ రాజధాని అమరావతిలో పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ ఏప్రిల్ మూడో వారంలో ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి లక్షల్లో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తుంది. వెలగపూడి సచివాలయం సమీపంలో 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలికి చేరుకునేందుకు మొత్తం 8 మార్గాలను గుర్తించారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. అమరావతి నగరాన్ని రోడ్డు, రైలు, వాయు మార్గాల ద్వారా నేరుగా అనుసంధానించేలా, అత్యధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రైల్వేస్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వేస్టేషన్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కోసం ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు సుమారు 1500 ఎకరాలు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.అమరావతి రైల్వేలైన్‌ను రెండు దశలుగా చేపట్టాలని కేంద్ర రైల్వేశాఖ ఇటీవల నిర్ణయించింది. మొత్తం 56.53 కి.మీ. రైల్వేలైన్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి 27 కి.మీ. లైన్‌ను మొదటి దశగా చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కోసం రెండు నెలల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు. తొలి దశలోనే దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. మేర రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతారు. వచ్చే రెండు నెలల్లోగా భూసేకరణ పూర్తి చేయగలమని రైల్వే శాఖ ధీమా వ్యక్తం చేసింది. తొలిదశ పనుల కోసం సుమారు రూ.800 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. తాడికొండ మండలంలో రైల్వే లైన్ కోసం భూములిచ్చేందుకు కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో అక్కడ భూసేకరణ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది.అమరావతి రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దేశంలోకెల్లా అతిపెద్ద మోడల్ రైల్వేస్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ వైసీపీ అదే...గోల

తిరుపతి ఏప్రిల్ 8, 2024 ఎన్నికల టైమ్ లో వైసీపీ ప్రచారంలో చాలా చిత్ర విచిత్రాలు చోటు చేసుకున్నాయి. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బొమ్మలు తయారు చేయించి, వాటిని జనంతో కొట్టించేలా, కొట్టి వారు ఆనందించేలా చేశారు. ఆ ముగ్గురి బొమ్మలతో రకరకాల ప్రచారాలు చేశారు. జనం ఇలాంటి జిమ్మిక్కులకు ఆకర్షితులయ్యారా, అసలు అలాంటి ప్రచారాన్ని నమ్మారా అనేది ఎన్నికల ఫలితాలతో తేలిపోయింది. ఫలితాలు తేడాగా వచ్చినా వైసీపీలో మార్పు రాలేదనడానికి తాజా ఉదాహరణలే నిదర్శనం.వైసీపీ మారలేదు, మారాలనుకోవట్లేదు. తాజాగా తిరుపతిలో వైసీపీ వాళ్లు ఓ వీధినాటకం వేశారు. ఆ పార్టీ యువనేత భూమన అభినయ్ రెడ్డి దీనికి కర్త, కర్మ, క్రియ. చంద్రబాబు, లోకేష్, పవన్ పాత్రలను సృష్టించి జూనియర్ ఆర్టిస్టులతో ఓ షో చేశారు. దీనికి వైసీపీ సోషల్ మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఇలాంటివాటిని జనం ఆసక్తిగా చూస్తారేమో కానీ, దీనివల్ల పార్టీకి ఏమేరకు ప్రయోజనం ఉంటుందనేది వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.కూటమి ప్రభుత్వంలో పెరిగిన విద్యుత్ ధరలపై వీధినాటక ప్రదర్శన అనే పేరుతో స్కిట్లు వేశారు. విద్యుత్ దోపిడీకి గుణపాఠం చెబుతామంటూ దాదాపు ఓ 20మంది జూనియర్ ఆర్టిస్ట్ లను తీసుకొచ్చారు. వీరిలో ముగ్గురికి చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ పాత్రలు ఇచ్చారు. మిగతా వారు సామాన్య ప్రజలుగా నటించారు. చివరిగా కూటమి ప్రభుత్వం తమ హామీలు అమలుచేయలేదని, కరెంటు చార్జీలు పెంచి ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ తీర్మానించారు. అంతే కాదు 2029లో వైసీపీదే ఘన విజయం అని ప్రకటించారు. 2029లో వైసీపీ గెలిచి, జగన్ సీఎం అయితే ఎలా ఉంటుందనే విషయాన్ని కూడా చూపించారు.గతంలో కూడా భూమన అభినయ్ రెడ్డి వీధి నాటకాలతో తిరుపతిలో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం లేదంటూ ఆయన కొంతమంది మహిళలను తీసుకుని ఆర్టీసీ బస్సులు ఎక్కారు. టికెట్ అడిగిన కండక్టర్ కి గతంలో చంద్రబాబు మాట్లాడిన వీడియోలను సెల్ ఫోన్లలో చూపించారు. ఈ నిరసన ప్రదర్శనకు జనం ఆకర్షితులయ్యారే కానీ, దానివల్ల వైసీపీకి కలిగిన ప్రయోజనం ఏంటనేది తేలడంలేదు. మరి జగన్ చెప్పిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు హామీల గురించి అభినయ్ రెడ్డి సమాధానం చెప్పగలరా..? ఆ ప్రశ్నలకు మాత్రం బదులు లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది పూర్తి కాలేదు. అప్పుడే ఇలా వీధి నాటకాలంటూ వారిని టార్గెట్ చేయడాన్ని ప్రజలు ఏమేరకు హర్షిస్తారో చూడాలి.ఇలాంటి జిమ్మిక్కులతోనే వైసీపీ మోసపోయింది. సిద్ధం సభలకు భారీగా జనం వచ్చారని చెప్పుకున్నారు, సభలకోసం జనం వెళ్లే సమయంలో ఐప్యాక్ టీమ్ కొంతమంది ప్రజల్ని ముందుగానే సిద్ధం చేసి కొంత డ్రామా నడిపిందనే ప్రచారం కూడా ఉంది. సామాన్యుల లాగా వారు జగన్ ని కలవాలని ఆరాటపడటం, వారిని చూసి సడన్ గా జగన్ బస్సుని ఆపడం.. ఇలాంటి వాటిని ప్రజలు ఏమాత్రం నమ్మలేదు. నమ్మలేదనడానికి సాక్ష్యం ఎన్నికల ఫలితాలే. ఇప్పుడు కూడా అలాంటి జిమ్మిక్కులపైనే వైసీపీ ఆధారపడటం విశేషం.

# మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 8 మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్ సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు.

# జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు? రాత్రి గస్తీ సిబ్బంది అప్రమత్తం..

రాయచోటి, ఏప్రిల్ 8: జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు రాయచోటి పట్టణంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రిపూట పోలీసులు నిర్వహిస్తున్న గస్తీని ఆయన స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లలో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, అలాగే శివారు ప్రాంతాల్లోని పోలీస్ పెట్రోలింగ్ బృందాలను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గస్తీ సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలను కాపాడటానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాత్రి 10:30 గంటల తర్వాత అనవసరంగా రోడ్లపై ఎవరూ తిరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు.

ఎస్పీ వెంట రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ ఉన్నారు.

# పశ్చిమ వైసీపీలో గ్రూపుల గోల

ఏలూరు, ఏప్రిల్ 8, ఏపీలో ఓటమి తర్వాత వైసీపీలో గ్రూపు రాజకీయాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయంట. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీని వీడి కూటమిలోకి చేరడంతో..అదే బాటలో మరికొంత మంది పయనించేందుకు రెడీగా ఉన్నారంట. తాజాగా ఏలూరు జంపింగ్ పాలిటిక్స్ తెరమీదకు వచ్చాయి.. ఇప్పటికే మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని వైసీపీని వీడి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే.అయితే ఆయన కంటే ముందే మేయర్ కార్పొరేటర్లు ఇంకా ఎందరో కీలక నేతలు పార్టీని వీడడంతో జిల్లాలో ఫ్యాన్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందట. ఇంత జరుగుతున్నా పార్టీ అధిష్టానం మాత్రం ఆందోళన చెందకుండా గతంలో ఆళ్ళనానికి కీలక అనుచరుడుగా ఉన్న మామిళ్ళపల్లి జయప్రకాష్ అలియాస్ జేపీకి ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను కట్టబెట్టింది. జేపీ కూడా ఏలూరులో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.వరకు బాగానే ఉన్నా జేపీ..ఆళ్ళ నాని అనుచరుడు కావడంతో ఇక్కడే అసలు సమస్య మొదలైందట. ఆళ్లనానికి సన్నిహితంగా ఉంది ఎవరు..? తమకు అడ్డుగా ఉన్నవాళ్లు ఎవరు? పార్టీకి అవసరంలేని వారు ఎవరు అంటూ ఒక్కొక్కరిని పార్టీకి దూరం చేస్తున్నారంట వైసీపీలో ఉన్న కొందరు నేతలు. అసలే అధికారం లేక తీవ్ర నిరాశలో ఉన్న క్యాడర్ ఇప్పుడు కొత్త నేతల రాకతో మరింత కుంగిపోతున్నారని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారట.వైసీపీలో ఈ గ్రూపు రాజకీయాలతో కీలక మహిళ నేత, మాజీ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి కూడా తీవ్ర సంతృప్తిలో ఉన్నారట. కాంగ్రెస్ పార్టీలో ఆళ్ళ నానితో పాటే ఉంటూ ఆ తర్వాత వైసీపీలో క్రియాశీలకంగా వ్యవహరించిన యాదవ సామాజిక వర్గానికి ప్రతినిధిగా ఉన్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని ఇటీవల వైసీపీ అధిష్టానం సస్పెండ్ చేసింది.అయితే ఈ సస్పెన్షన్ వెనకున్నది ఎవరు..? ఆమెను పార్టీ అధిష్టానానికి దూరం చేసిందెవరు? అనే ప్రశ్నలు ఇప్పుడు ఏలూరులో పొలిటికల్ చర్చకు దారితీశాయట. ఆమెను పార్టీకి దూరం చేయడానికి కారణం గ్రూపు రాజకీయాలేననే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.కొత్త నియోజకవర్గ ఇంచార్జిగా జేపీకి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనపై కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని..తనను పార్టీకి దూరం చేసే ప్రయత్నాలు చేశారని కార్యకర్తల దగ్గర శ్రీలక్ష్మి ఆవేదన వెల్లగక్కారట.. పార్టీలో తనకు కీలక పదవి వచ్చే సమయంలోనే ఇవన్నీ జరిగాయని.. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతుంటే సస్పెండ్ చేయడమేంటని శ్రీలక్ష్మి కొంత ఆగ్రహంగా ఉన్నారంట. ఇదిలా ఉంటే శ్రీలక్ష్మిపై యాక్షన్ ఎపిసోడ్ వెనుక ఓ మాజీ మంత్రి ఉన్నారనే చర్చ కూడా లోకల్‌గా నడుస్తోంది.మాజీ మంత్రి కారూమూరి నాగేశ్వరరావు.. తణుకు అసెంబ్లీ నియోజకవర్గానికి గుడ్ బై చెప్పి తిరిగి ఏలూరు వచ్చేందుకు వేసుకుంటున్న ప్రణాళికల్లో భాగంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని పార్టీకి దూరం చేశారని ఓ వర్గం గట్టిగా నమ్ముతుందట.ఎందుకంటే గతంలో కాంగ్రెస్ పార్టీలో కూడా వీరిద్దరూ పనిచేసిన సందర్భాలు ఉండడం..అప్పుడు ఏం జరిగిందో గాని ఇప్పుడు మాత్రం వారి వల్ల వైసీపీకి నష్టం చేకూరే ప్రమాదం తలెత్తిందన్న చర్చ జరుగుతోందట. కాంగ్రెస్ హయాంలో ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా కారుమూరి నాగేశ్వరరావు పనిచేయడం, ఆ తర్వాత పక్కనే ఉన్న దెందులూరు అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఆయన పోటీ చేసి ఓడిపోయారు.మరోవైపు నరసాపురం పార్లమెంట్లో తణుకు అసెంబ్లీ నుంచి కూడా ఆయన పోటీ చేసి రెండుసార్లు విజయం సాధించడం?దాంతో జగన్ క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన 2024 ఎన్నికల్లో కారుమూరి నాగేశ్వరావు మరోసారి పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఆరమిల్లి రాధాకృష్ణపై ఓడిపోవడంతో ఇక తణుకులో తన భవిష్యత్తు కష్టమని, ఏలూరుకు తిరిగి వచ్చేందుకు కారుమూరి నాగేశ్వరరావు ప్లాన్ వేసుకుంటున్నారని సమాచారం. అందులో భాగంగానే పిల్లంగోళ్ల శ్రీలక్ష్మిని పార్టీకి దూరం చేశారంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.అంతేకాదు..ఇటీవల మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఏలూరులో ప్రెస్ మీట్ పెట్టడం ఆ తర్వాత కొంతమంది ముఖ్య నేతలతో సమావేశం కావడంపై ఈ అనుమానాలన్నీ నిజమేనని భావించాల్సి వస్తుందట. ఏది ఏమైనప్పటికీ..అధికారం కోల్పోయిన వైసీపీని ఒక్కొక్కరు వీడిపోతున్న ఇలాంటి సమయంలో శ్రీలక్ష్మి పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందంట.

# తమిళనాడే లక్ష్యంగా కమల దళం



చెన్నై, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) దక్షిణాదిలో పాగా వేసేందుకు స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందులో భాగంగానే తమిళనాడులో గత కొన్నిరోజులుగా పొలిటికల్ డ్రామాకు తెరతీస్తోంది. తమిళనాడులో పాతమిత్రుడితో కలిసి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతోంది బీజేపీ.తమిళనాడులో ఏడాదిలోపే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికారంలో ఉన్న డీఎంకే కాంగ్రెస్ సహా మిత్ర పక్షాలు కలిసి ఈసారి కూడా కూటమిగా బరిలోకి వెళ్ళాలని భావిస్తోంది. ఇక నటుడు విజయ్ సొంత పార్టీని ఏర్పాటు చేసి తాను ఒంటరిగా పోటీ చేస్తానని ఇప్పటికే ప్రకటించారు. ముందుగా ఏఐడీఎంకేతో కలిసి పోటీ చేసి అధికార భాగస్వామ్యంతో డిప్యూటీ సీఎంగా ఉండేలా ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి.. ఏపీలో టీడీపీ-జనసేన ఫార్ములా లోనే విజయ్ కూడా రాజకీయాల్లో తన ప్రయత్నాలను మొదలు పెడతారని జోరుగా చర్చ జరిగింది. అధికార ఆఓఐను గద్దెదించేందుకు పక్కా ప్రణాళికతో వెళ్తోంది.తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా మారింది.. అధికార డిఎంకె ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి.. అందుకు గట్టి ఓటు బ్యాంకు కలిగిన పార్టీలతో కలిసి వెళ్తేనే అది సాధ్యమని విశ్లేషకులు చెబుతుంటే.. విపక్షాల వ్యూహాలను డిఎంకె మాత్రం ఏ మాత్రం లెక్క చేయడంలేదు. బీజేపీ ఈసారి దక్షిణాన కొట్టి తీరాలన్న కసితో చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్ని కావు. అలా బీజేపీ వేస్తున్న ఎత్తులకు డీఎంకే ఎత్తుకు పైఎత్తు వేస్తూ.. జనంలో సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ ప్రతిపక్షాలకు ఎక్కడా అందడం లేదు.తమిళనాడులో పాగా వేయాలన్న ప్రయత్నాల్లో ఉన్న భారతీయ జనతా పార్టీ వ్యూహంతో ముందుకు వెళుతోంది. అయితే ఎక్కడో తేడాగా ఉందన్న చర్చ జరుగుతోంది. పొత్తు కోసం ఏఐడీఎంకే నుంచి దూరమైన అందరినీ కలిపేలా బీజేపీ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. పొత్తులను సెట్ చేయడం.. మాజీ ముఖ్యమంత్రులు ఓ పన్నీర్ సెల్వం, పళనిస్వామి, శశికళను కలిపి బీజేపీ చేస్తున్న కూటమి ప్రయత్నాలకు ఏఐడీఎంకే షరతులు పెడుతోంది. అలా పెట్టె షరతుల్లో కొన్ని విషయాల్లో తగ్గుతున్నా మరి కొన్ని అంశాల్లో బీజేపీ ఏమాత్రం తగ్గడం లేదు.తమిళనాడులో ప్రధాన ప్రతిపక్షమైన ఏడీఎంకే సహా మరి కొన్ని పార్టీలను కలిపి కూటమిగా ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలని బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఐదేళ్ల వరకు రాష్ట్రంలో డీఎంకేతో సమానంగా బలమైన పార్టీగా ఉన్న ఏఐడీఎంకేలో చీలికతో కాస్త బలహీన పడింది. గతంలో జయలలిత జైలుకెళ్లిన సందర్భంలో నమ్మినబంటుగా ఉన్న ఓ పన్నీరు సెల్వం పార్టీ నుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే జయలలిత నచ్చిలి శశికళ కూడా పార్టీకి దూరమైంది. మాజీ ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి పార్టీని లీడ్ చేస్తున్నారు. మునుపటిల పార్టీకి బాగుండాలంటే ఈ ముగ్గురు కలవాల్సిన అవసరం ఉందని భావించిన బీజేపీ అందర్నీ కలిపే ప్రయత్నం మొదలుపెట్టింది.ఇటీవల పొత్తుల విషయంపై చర్చించేందుకు ఏఐడీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి ఢిల్లీ వెళ్లి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలను కలిశారు. అయితే ఆ సమయంలో బీజేపీకి ఏఐడీఎంకే తరఫున పళని స్వామి కొన్ని షరతులు పెట్టినట్టు తెలుస్తోంది. అందులో ముఖ్యమైనది తమిళనాడు బీజేపీ చీఫ్ గా ఉన్న అన్నమలైను ఆ బాధ్యతల నుంచి పక్కన పెట్టాలని విధించినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే ఇటీవల అన్నమలై పార్టీ చీఫ్ పదవికి రాజీనామా చేశారు. అలాగే ఏఐడీఎంకే పార్టీలోకి పన్నీరు సెల్వం మళ్లీ తీసుకొచ్చే ప్రతిపాదనను కూడా ఆయన విభేదించినట్లు తెలుస్తోంది. తమిళనాడులో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పొత్తుల విషయమై మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రులు ఈపీఎస్-ఓపిఎస్ ఇద్దరికీ వేరువేరుగా మోదీ అపాయింట్‌మెంట్ ఫిక్స్ అయింది. ఓపిఎస్‌కూ కూడా అపాయింట్‌మెంట్ దక్కడం పట్ల ఈపిఎస్ కినుక వహించినట్టు తెలుస్తోంది. అందుకే ప్రధానిని కలిసి ఆలోచనను విరమించుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు ప్రకటన వచ్చింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు భేటీలు లేవని ఓపిఎస్ అపాయింట్‌మెంట్ కూడా రద్దు చేసినట్టు తెలుస్తోంది.ఇటీవల తమిళనాడు చీఫ్ పదవికి రాజీనామా చేసిన అన్నమలై కూడా ఒకంత అసంతృప్తితో ఉన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంలో అధ్యక్ష పదవి అనేది నాకు ఉల్లిపాయతో సమానం అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. ఓపిఎస్- టిటివి దినకర్, శశికళ పళని స్వామి అందరిని కలపాలని బీజేపీ ప్రయత్నాలకు ఈపీఎస్ సుముఖంగా లేరన్నది తాజా పరిణామాలను బట్టి తెలుస్తోంది. వీటన్నింటిపై బ్యాక్ గ్రౌండ్‌లో అన్ని వర్క్‌వుట్ చేసుకున్నాక పొత్తులపై ముందుకు వెళ్లాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే మోదీ పర్యటనలు షెడ్యూల్ మార్పులు చేసి పొలిటికల్ మీటింగ్స్ అన్ని రద్దు చేసినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు మూడు రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు నియామకం అయ్యాక అన్ని పరిస్థితులను చక్కదిద్దిన తర్వాత పొత్తుల విషయంలో క్లారిటీ ఇవ్వాలని భావిస్తోంది భారతీయ జనతా పార్టీ.

# రజతోత్సవ సభకు అడగడుగునా అడ్డంకులు

వరంగల్, ఏప్రిల్ 8, గులాబీ పార్టీ పెట్టి 25 ఏళ్లు అయింది. పార్టీ రజతోత్సవ సభను లక్షలాది మందితో నభూతో నభవిష్యత్ అన్న రీతిలో గ్రాండ్‌గా నిర్వహించాలనుకుంది బీఆర్ఎస్ అధిష్టానం.. ఐతే వరంగల్ గడ్డపై ప్లాన్ చేసిన భారీ బహిరంగసభపై నీలినీడలు కమ్ముకున్నాయి..ప్రభుత్వం వరంగల్‌లో తాజాగా తీసుకొచ్చిన పోలీస్ యాక్ట్ గులాబీ ఉత్సాహంపై నీళ్లు చల్లిందనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి..24 ఏళ్లు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతోన్న బీఆర్ఎస్ రజతోత్సవాలకు బిగ్ ప్లాన్ చేసుకుంది.. ఏప్రిల్ 27న వరంగల్ గడ్డపై భారీ భహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు పార్టీ అధినేత కేసీఆర్.హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో 10 లక్షల మందితో రజతోత్సవ మహాసభ నిర్వహించేలా ఏర్పాట్లు మొదలుపెట్టింది ఆ పార్టీ.. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఓటమి తర్వాత పార్టీ నిర్వహిస్తున్న మొట్ట మొదటి భారీ బహిరంగ సభ కావడంతో దీనిని విజయవంతం చేసేందుకు గులాబీ శ్రేణులు రెడీ అవుతున్నాయి. భారీ బహిరంగ సభ నిర్వహణకు పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ పోలీస్ కమిషనరేట్‌లో లిఖితపూర్వకంగా అనుమతి కోరారు.. ఇంతలోనే బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ పోలీసులు షాక్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.ఃఖీూ రజతోత్సవ బహిరంగ సభ జరగనున్న వరంగల్ పోలీస్ కమిషరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్-30 అమల్లోకి తెచ్చారు పోలీసు అధికారులు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెల రోజులపాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులను నిషేధిస్తున్నట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ ఉత్తర్వులు ఈ నెల 6 నుంచి మే 5వరకు నెల రోజుల పాటు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహణకు ఆటంకం ఏర్పడింది.. అటు సభ ఏర్పాట్లు, ఇటు జన సమీకరణపై దృష్టిసారించిన గులాబీ లీడర్లు పోలీస్ యాక్ట్‌తో అయోమయంలో పడ్డారంట.. రజతోత్సవ సభకు సమయం తక్కువగా ఉండడంతో వాట్ నెక్ట్స్ అనే విషయమై గులాబీ బాస్ కేసీఆర్ పార్టీ శ్రేణులతో సమాలోచనలు చేస్తున్నారంట.తమ పార్టీ సిల్వర్ జూబ్లీని అడ్డుకోవాలనే దురుద్ధేశ్యంతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని గుస్సా అవుతున్న బీఆర్ఎస్ న్యాయపోరాటానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.. బహిరంగ సభకు అనుమతి కోరుతూ 10 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నామని, కానీ సభను అడ్డుకోవాలన్న కుట్రతోనే పోలీస్ యాక్ట్ తీసుకొచ్చారని అంటున్న బీఆర్ఎస్ ఇదే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లనుందని సమాచారం..వరంగల్ బహిరంగ సభకు కోర్టు నుంచి కూడా సానుకూలత రాకపోతే వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి బయట సభ నిర్వహణపై అన్వేషణ మొదలుపెట్టిందట బీఆర్ఎస్.. అంతేకాదు కరీంనగర్‌లో సిల్వర్ జూబ్లీ సభ నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న కోణంలో సమాలోచనలు చేస్తున్నారట గులాబీ బాస్ కేసీఆర్.అంతే కాకుండా హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఘట్ కేసర్‌లో సభ నిర్వహించే అంశాన్ని సైతం పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఏప్రిల్ 27కు మరో 20 రోజుల సమయం మాత్రమే ఉండటంతో త్వరితగతిన కోర్టును ఆశ్రయించి ఓ నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పార్టీ సిల్వర్ జూబ్లీ సభను భారీ సక్సెస్ చేసి చూపించాలనే పట్టుదలతో ఉన్నారట బీఆర్ఎస్ నేతలు

# ఆవిరవుతున్న కుబేరుల సంపద

ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ దేశంలో అన్ని రంగాలపై క్రమంగా పడుతోంది. స్టాక్ మార్కెట్ నేల చూపుల విషయం కాసేపు పక్కనబెడదాం. రేపటి రోజుల ఇంకా ఎలాంటి టారిఫ్ విధిస్తారోనన్న భయం బిజినెస్‌మేన్లను వెంటాడుతోంది.అమెరికా- చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి, స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది. దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. చైనా వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా అమెరికా ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తోందని చైనా సోమవారం ఆరోపించింది. అమెరికా ఈ సుంకాల విధానం అంతర్జాతీయ వాణిజ్య నియమాలను విస్మరించడమే. ఇది ప్రపంచంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. చైనా వస్తువులపై ట్రంప్ 34 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించారు. అమెరికాకు ప్రతిస్పందిస్తూ, చైనా కూడా అమెరికన్ వస్తువులపై అదే రేటుతో సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ సుంకాల యుద్ధ వాతావరణంలో హాంకాంగ్, షాంఘై స్టాక్ మార్కెట్లు క్షీణతను చూశాయి.. చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రంప్ దెబ్బకు ఒక్కరోజులో నలుగురు భారతీయుల కుబేరుల సంపద 10.3 బిలియన్ డాలర్లు క్షీణించింది. ఈ విషయాన్ని ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ వెల్లడించింది.భారతీయుల సంపన్నుల జాబితాలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు ప్రముఖ వ్యాపారవేత్తలు. వారిలో ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ, సావిత్రి జిందాల్ ఫ్యామిలీ, శివ్ నాడార్. సోమవారం స్టాక్ మార్కెట్ కుప్పకూలాయి. దాని దెబ్బకు ఆయా వ్యాపారవేత్తల సంపద ఒక్క రోజు భారీగా తగ్గింది. ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ స్వయంగా వెల్లడించింది. దాదాపు 10.3 బిలియన్ డాలర్లు సంపద క్షీణించినట్లు వెల్లడించింది.దేశంలో అత్యంత ధనికుడు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన సంపద విలువ ఒక్కరోజు 3.6 బిలియన్ డాలర్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ఆయన సంపద 87.7 బిలియన్ డాలర్లకు పడిపోయింది.ఇక అదానీ గ్రూప్‌ను నడుపుతున్న గౌతమ్ అదానీ సంపదలో 3 బిలియన్ల డాలర్ల తగ్గుదల స్పష్టంగా కనిపించింది. ఆయన నికర విలువ ఇప్పుడు 57.3 బిలియన్లు డాలర్లకు చేరింది.జిందాల్ గ్రూప్ యజమానులైన సావిత్రి జిందాల్ ఫ్యామిలీ 2.2 బిలియన్లు డాలర్లను కోల్పోయింది. ప్రస్తుతం వారి సంపద 33.9 బిలియన్లు పడిపోయింది. ప్రపంచ ధనవంతుల జాబితాలో 45వ స్థానంలో ఉన్నారు ఆమె.హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకురాలు శివ్ నాడార్ ఈ జాబితాలోకి చేరిపోయారు. సోమవారం ఒక్కరోజు ఆయన సంపద 1.5 బిలియన్ డాలర్లు నష్టాన్ని చవిచూసింది. దీంతో ఆయన సంపద విలువ ప్రస్తుతానికి 30.9 బిలయన్లు డాలర్లుగా ఉంది.ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడితో కుప్పకూలాయి. దీంతో వ్యాపారవేత్తల సంపద ఆవిరైపోయింది. పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, అమెరికాలో మాంద్యం భయాల కారణంగా పెట్టుబడిదారులు ఆలోచనలోపడ్డారు. సోమవారం రోజు బీఎస్ఈ సెన్సెక్స్ 2,200 పాయింట్లు పడిపోయింది. అటు నిఫ్టీ కూడా 700 పాయింట్లు పైగానే కోల్పోయింది. సెన్సెక్స్ బోర్డులో మదుపరులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో అన్ని సూచీలకు సెగ తగిలింది.ప్రపంచ కుబేరుల పరిస్థితికి వద్దాం. 2025లో వారెన్ బఫెట్ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలాన్ మస్క్ సంపద 130 బిలియన్ డాలర్లు తగ్గి 302 బిలియన్ డాలర్లకు పడిపోయింది. జెఫ్ బెజోస్ సంపద 45.2 బిలియన్ డాలర్లు తగ్గి 193 బిలియన డాలర్లకు చేరుకుంది.మార్క్ జూకర్ బర్గ్ సంపద 28.1 బిలియన్ డాలర్లు తగ్గి 179 బిలియన్ డాలర్లు చేరింది. బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 18.6 బిలియన్లు తగ్గి 158 బిలియన్ డాలర్లకు పడిపోయింది. బిల్ గేట్స్ సంపద సైతం 3.38 బిలియన్ డాలర్లు క్షీణించింది. 155 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ లిస్ట్ తెలిపింది.

# పెద్ది...పై భారీ ఆశలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 8,సినిమా ఇండస్ట్రీలోకి వారసులుగా వచ్చి రాణించడం అనేది చాలా పెద్ద టాస్క్ అనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు ఉన్న స్టార్ డమ్ ని మోస్తూ ఇప్పుడున్న ప్రేక్షకులకు నచ్చే విధంగా సినిమాలను చేయడం అనేది చాలా పెద్ద బాధ్యత?దానిని సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తే పర్లేదు. కానీ ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కూడా వాళ్ల కెరియర్ తో పాటు చాలా సంవత్సరాల నుంచి వస్తున్న ఆ ఫ్యామిలీ పేరు కూడా చెడిపోతుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?సినిమా ఇండస్ట్రీలో ప్రతి హీరోకి ఒక స్టైల్ అయితే ఉంటుంది. ఇక దాంతోనే ప్రేక్షకులను అలరిస్తూ ఆకట్టుకుంటూ వాళ్ళను తమ అభిమానులుగా మార్చుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నం చేస్తూ ఉంటారు. నిజానికి సినిమా సక్సెస్ అయ్యింది అంటే అందులో హీరో గొప్పతనం ఎంతగా ఉంటుందో దర్శకుడు యొక్క గొప్పతనం కూడా అంతే ఉంటుంది? ఒకప్పుడు మెగాస్టార్ చిరంజీవి సోలోగా ఇండస్ట్రీకి వచ్చి తన డాన్స్ తో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే మెగాస్టార్ గా తనకంటూ ఒక గొప్ప గుర్తింపు సంపాదించుకున్నాడు? ఇక చిరంజీవి నట వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన రామ్ చరణ్ సైతం తనదైన రీతిలో సత్తా చాటుకోవడానికి అహర్నిశలు ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నాడు. ఇప్పటివరకు ఆయన సాధించిన విజయాలు ఒకెత్తయితే ఇకమీదట సాధించబోయే విజయాలు మరొక ఎత్తుగా మారబోతున్నాయి. ఆయన ఎంటైర్ కెరీయర్ లో ఇప్పటివరకు రెండు భారీ బ్లాక్ బస్టర్ ఇండస్ట్రీ హిట్లను సాధించాడు. చాలా తక్కువ కెరియర్ లోనే రెండు ఇండస్ట్రీ హిట్స్ అందుకోవడం అంటే మామూలు విషయం కాదు. ఆయన ఇండస్ట్రీకి వచ్చి కేవలం 17 సంవత్సరాలు మాత్రమే అవుతుంది. అంతలోనే రెండు ఇండస్ట్రీ హిట్స్ సాధించాడు అంటే మామూలు విషయం అయితే కాదు.రెండోవ సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ సాధించిన ఘనత కూడా తనకే దక్కుతుంది. మరి ఇప్పుడు ఆయన బుచ్చిబాబు డైరెక్షన్ లో చేస్తున్న 'పెద్ది' సినిమా మీద ప్రేక్షకుల అంచనాలు తారా స్థాయికి చేరిపోయాయి. రీసెంట్ గా వచ్చిన గ్లింప్స్ తో రామ్ చరణ్ తన మార్కును చూపిస్తూ మరోసారి యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీని షేక్ చేసే విధంగా ఒక మాస్ అవతారంలో కనిపించబోతున్నాడనే విషయం అయితే చాలా స్పష్టంగా తెలుస్తోంది.ఎప్పుడైతే ఈ గ్లింప్స్ వచ్చిందో అప్పటి నుంచి ఇండస్ట్రీ మొత్తం ఈ సినిమా గురించి చర్చించుకుంటున్నారు. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాకి రామ్ చరణ్ పెట్టిన ఎఫర్ట్స్ కూడా చాలా బాగా ప్లస్ అవ్వబోతున్నాయనేది కూడా అర్థమవుతుంది. రామ్ చరణ్ లాంటి నటుడు తన పరిపూర్ణమైన నటనను చూపించాలంటే అతనికి అంతే డెప్త్ తో ఉన్న క్యారెక్టర్ అయితే పడాలి. ఇక 'రంగస్థలం' సినిమాలో అలాంటి క్యారెక్టర్ పడింది కాబట్టే అతనిలోని నటన ఎలివేట్ అయిందిఇక దాంతో పాటుగా త్రిబుల్ ఆర్ సినిమాలో కూడా సీతారామరాజు పాత్రని పోషించి తనకంటూ ఒక ఐడెంటిటిని క్రియేట్ చేసుకున్నాడు. మరి ఆ రెండు సినిమాల తర్వాత ఈ సినిమాలో కూడా తననట విశ్వరూపాన్ని చూపించబోతున్నాడు అనేది చాలా స్పష్టంగా తెలుస్తోంది? ఇదంతా చూసిన సినిమా మేధావులు సైతం 'పెద్ది' రామ్ చరణ్ కి పర్ఫెక్ట్ మూవీ అవ్వబోతుంది అంటూ వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు

# మళ్లా ఆగిన కేబినెట్ విస్తరణ...

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి, ఏప్రిల్ 8, రేపోమాపో తెలంగాణ కేబినెట్ విస్తరణ విస్తరణ జరగబోతోందన్న ప్రచారం ఊపందుకున్న వేళ? అదంతా ఉత్తిదేనన్న కొత్త ప్రచారం తెరమీదకొచ్చింది.నిజానికి పదిరోజుల ముందే.. మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం ఫైనల్ అయిపోయిందనే ముచ్చట రాజకీయవర్గాల్లో బలంగా వినిపించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులతో సమావేశమైన రాహుల్‌గాంధీ అందరి అభిప్రాయాలు తీసుకున్నారనీ, ఎప్రిల్ 3న మంత్రి వర్గ విస్తరణ ఉంటుందనీ.. హస్తం నేతలే లీకులిచ్చారు. కానీ, ఆ తేదీ దాటిపోయినా? కేబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి నిర్ణయమూ రాలేదు..

ప్రస్తుతం తెలంగాణ మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. కానీ, ఆశావహుల సంఖ్య మాత్రం అరవై ఆరుకు మించి ఉండొచ్చు. పార్టీ పెద్దలు ఎంత ప్రయత్నించినా? జిల్లా ,సామాజిక సమీకరణలు ఎంత బేరీజు వేసుకున్నా? అంతమందిని ఈ ఆరుపదవుల్లో సర్దేయడం అంత వీజీ కాదు. అందుకే, విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేబినెట్‌లో స్థానం కోసం కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎక్కువగా పోటీ ఉంది. పరిస్థితి చూస్తుంటే.. ఆరు పదవుల్లో ఒకటి మాత్రమే రెడ్డి నేతకు ఇచ్చే అవకాశం ఉందట. దీంతో, ఎటూ తేల్చుకోలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ హైకమాండ్ ఉందట. నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి, హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డిలు.. బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వీరిలో ఎవరికి ఇచ్చినా మిగితావారి అసంతృప్తిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమైన విషయం. అందుకే విస్తరణవైపు జాగ్రత్తగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ హైకమాండ్.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత అనే అంశం.. ఇప్పుడు కీలకంగా మారింది. బీసీ,ఎస్సీ, ఎస్టీ సాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు? ఎవరికివారుగా హైకమాండ్‌కు లేఖలు రాస్తుండటం? మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారుస్తోంది. వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్‌లపేర్లు బీసీ సామాజిక వర్గంనుంచి పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతుండగా.. మాదిగ, లంబాడా ఎమ్మెల్యేలు తమకు కూడా అవకాశం ఇవ్వాలంటూ.. మూకుమ్మడిగా కాంగ్రెస్ హైకమాండ్‌కు లేఖలు రాశారు. ప్రాంతాలవారీగా విడిపోయిన నేతలు? తమకు అవకాశం ఇవ్వాలంటూ ఢిల్లీవెళ్లి మరీ విజ్ఞాపనలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ హైదరాబాద్, రంగారెడ్డి నేతలకు కేబినెట్‌లో చోటు ఇవ్వలేదనీ.. ఈదఫా అవకాశం కల్పించాలనీ? ఖర్గేను కలిసి మరీ విజ్ఞప్తి చేశారు ఆ ప్రాంత ఎమ్మెల్యేలు. ఓవైపు లేఖలు.. మరోవైపు విజ్ఞప్తులు? ఇంకోవైపు సామాజిక లెక్కలు.. అంతకంతకూ పెరిగిపోతున్న ఆశావహులు? వెరసి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఏం చేయాలో పాలుపోవడం లేదన్న ముచ్చట వినిపిస్తోంది. అందుకే, కేబినెట్ విస్తరణను మరోసారి వాయిదా వేసినట్టు ప్రచారం జరుగుతోంది.మంత్రివర్గ విస్తరణపై జరుగుతున్న హడావుడి అంతా ఒకెత్తయితే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ మరో ఎత్తు అన్నట్టుగా మారింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాకు ఛాన్సివ్వాలని ఖర్గేకు, కేసీ వేణుగోపాల్‌కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేసిన ఈ సీనియర్ నేత.. నల్గొండ జిల్లాకు మూడో మంత్రి పదవి విషయంలో ఏవిధంగానూ స్పందించకపోవడం ఆసక్తిరేపుతోంది. దీంతో, ఆ జిల్లానుంచి భారీ స్థాయిలో ఉన్న ఆశావహుల్లో ఆందోళన మొదలైందట. ఇప్పటికే ఆ జిల్లా నుంచి రాజగోపాల్‌రెడ్డి, అద్దంకి దయాకర్, పద్మావతి, శంకర్ నాయక్, బాలూనాయక్.. ఈ రేసులో ఉన్నారు.

విస్తరణలో ఒక రెడ్డినేతకు అవకాశం ఇస్తామంటూ ఇటీవల రాష్ట్రనేతలకు చెప్పిన హైకమాండ్ పెద్దలు.. ఎవరికివ్వాలో తేల్చిచెప్పాలని అడిగారట. రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయగా? కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మళ్లీ మాట్లాడుదామంటూ.. మీటింగ్‌ను ముగించారంట పెద్దలు ఉమ్మడి వరంగల్ నుంచి దొంతి మాధవ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. సుదర్శన్ రెడ్డి కోసం సీఎం రేవంత్‌రెడ్డి పట్టుబడుతుండగా , దొంతి మాధవరెడ్డి కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట. ఇలా ఎవరికివారు చేస్తున్న ప్రయత్నాలతో? హైకమాండ్ కన్ఫ్యూజన్‌లో పడిపోయినట్టు తెలుస్తోంది. వేసుకున్న లెక్కలేవీ వర్కవుట్ కాకపోవడంతో.. ఎప్పటికప్పుడు నేడే విడదుల అనడం తప్ప? కేబినెట్ విస్తరణ మాత్రం కార్యరూపం దాల్చేలా కనిపించడం లేదు. మరి ఈ ఎపిసోడ్‌ను ఏఐసీసీ పెద్దలు ఎన్నాళ్లు సాగదీస్తారన్నదే ఇప్పుడు? పొలిటికల్ సస్పెన్స్‌గా మారింది.

# మే 6 నుంచి ఆర్టీసీ సమ్మె సైరన్

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఏప్రిల్ 8, తెలంగాణ ఆర్టీసీ సమ్మె సైరన్ మోగనుంది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈ మేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్ కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు నోటీసుల్లో తెలిపారు. కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరించారు.సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ సంఘాలు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేశాయి. 2023 జనవరి 27న తొలిసారి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసులు ఇచ్చింది. యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మరోసారి సమ్మె నోటీసులు ఇచ్చాయి కార్మిక సంఘాలు. జేఏసీగా ఏర్పడిన కార్మిక సంఘాలన్నీ 21 డిమాండ్లతో సమ్మె నోటీసులు ఇచ్చాయి.మరో నెల రోజుల్లో తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని కార్మిక సంఘాలు హెచ్చరించాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ల పరిష్కారంపై గత రెండు మూడు నెలలుగా కార్మిక సంఘాలు కోరుతున్నా.. ఆర్టీసీ యాజమాన్యం నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ సానుకూల స్పందన రాకపోవడంతో వచ్చే నెల 6వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలని జేఏసీ తీర్మానం చేసింది. ఈ క్రమంలోనే ఆర్టీసీ ఎండీకి సమ్మె నోటీసులు ఇచ్చారు.21 డిమాండ్లలో ప్రధానంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం ఉన్నాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభించలేదు. టీజీఎస్‌ఆర్టీసీలో దాదాపు 16 వేల మంది కార్మికులు రిటైర్ అయినప్పటికీ కొత్త నియామకాలు చేపట్టలేదని జేఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో పని భారమంతా ప్రస్తుతం ఉన్న కార్మికులపైనే పడుతున్నదని ఈయూ, టీఎంయూ నాయకులు తెలిపారు. దీంతో రోజుకు 14 నుంచి 16 గంటలపాటు పనిచేయాల్సి వస్తుందన్నారు. అధిక పనిభారాన్ని తట్టుకోలేక కార్మికులు ఒత్తిడికి లోనవుతున్నారని చెప్పారు. 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్సులను ఇప్పటి వరకు పెంచలేదని, వాటిని ఉద్యోగ విరమణ సమయంలో చెల్లిస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు.మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులకు నెల నెల జీతాలు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.వేతన సవరణ జరిగినా అరియర్స్ ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బకాయిలు అందడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆర్టీసీ కార్మికులపై పని భారం పెరిగిపోయిందన్నారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# మినాక్షి ఎంట్రీతో మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్..



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఏప్రిల్ 8, తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పదమవుతోంది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిందని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్.తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మీనాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట.భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయాలను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమీవేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్ఠానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమయ్యారట.ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది.కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షి ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్ధతపై అధిష్ఠానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్ధతిలో తాము డీల్ చేయలోకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు.అయితే మీనాక్షీ నటరాజన్..అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.మొత్తానికి భూముల వ్యవహారంలో అధిష్టాన దూతగా మీనాక్షి నటరాజన్ ఎంట్రీతో రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందన్న చర్చ పార్టీ వర్గాల్లోనే ప్రభుత్వంలోనూ చర్చ నడుస్తోంది. పార్టీ వ్యవహారాల ఇంచార్జీ గాంధీ భవన్ కు పరిమితం కాకుండా సెక్రెటరియేట్ వరకు వచ్చారంటే ప్రభుత్వ సమర్ధతపై నమ్మకంలేకనా? లేదంటే తమ పాలనపై ఢిల్లీ పెద్దలకు అనుమానమా అనే ఆందోళన మంత్రుల్లో కనిపిస్తోందంట.. మరి ఈ విషయం ఎటు నుంచి ఎటు వెళ్తుందో చూడాలి..

రాహుల్ ఆరా

మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు కూడా కంచ గచ్చిబౌలి భూముల రచ్చను రాహుల్ గాంధీకి చేరవేశారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేయగా.. హరీశ్‌రావు నేరుగా రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. ఈ పరిణామాలతో కంచ గచ్చిబౌలి భూవివాదం ఢిల్లీ ఏఐసీసీ భవనాన్ని టచ్ చేసింది.అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు నేరుగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారట. హెచ్‌సీయూతో రాహుల్‌కు ప్రత్యేక అనుబంధం ఉండటంతో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫోన్ చేసి విషయంపై ఆరా తీశారట. రాహుల్ గాంధీ ఆదేశాలతో మీనాక్షి వెంటనే హైదరాబాద్‌కు వచ్చి మంత్రుల దగ్గర ఆ వివరాలు సేకరించారు.తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వాస్తవానికి ఏప్రిల్ 16న హైదరాబాద్ వచ్చేందుకు షెడ్యూల్ ప్రిపేర్ చేసుకున్నారు. కానీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఆగమేఘాల మీద మీనాక్షి శుక్రవారం రాత్రే మధ్యప్రదేశ్ నుంచి రైల్లో బయలుదేరి హైదరాబాద్ వచ్చారు. శనివారం మీనాక్షి నటరాజన్ మౌనవ్రతం ఉన్నా.. తెలంగాణ సచివాలయంలో మంత్రులతో సమావేశమయ్యారు. హెచ్‌సీయూ భూముల విషయంలో ఏం జరుగుతోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలేంటి? హెచ్‌సీయూ విద్యార్థుల వాదన ఏంటి? ఇలా అన్ని వివరాలను సేకరించారు మీనాక్షి నజరాజన్.

# భారత్ గా భారంగా ఓబేసిటీ...

ముంబై, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) ఊబకాయం ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అయితే ఇందుకు వైద్యులు ఆనేక కారణాలు చెబుతున్నారు. భారత దేశంలో 2050 నాటికి భారతదేశంలో అధిక బరువుగల వారి సంఖ్య ఏకంగా 45 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ సమస్య 15?24 ఏళ్ల యువతలోనూ, 5?14 ఏళ్ల పిల్లల్లోనూ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత భారత్ ఊబకాయ సమస్యలో మూడో స్థానంలో ఉంది. 2021 గణాంకాల ప్రకారం దేశంలో 17.6 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో అమెరికాను అధిగమించి, ప్రపంచంలో ఊబకాయుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని లాన్సెట్ జర్నల్ తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ లోని ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్థూలకాయంతో బాధపడుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి మన దగ్గర ప్రమాద సంకేతాలు మోగిస్తోందని అర్థం చేసుకోవాలి. జీవన శైలి, వ్యాయామం లేకపోవడం, వేళాపాల లేకుండా తినడం వంటి కారణాలు ఊబకాయానికి కారణం అంటున్నారు.

ఆహారంలో జాగ్రత్తలు ? మైండ్‌ఫుల్ ఈటింగ్ కీలకం

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఊబకాయానికి ప్రధాన పరిష్కారం 'మైండ్‌ఫుల్ ఈటింగ్'. దీని కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. ఆకలి వేసినప్పుడు మాత్రమే తినాలి.

సమయం అయిందని అనవసరంగా ఆహారం తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది.

ఒంటరితనం, బాధ లేదా కాలక్షేపం కోసం అతిగా తినడం మానాలి. భోజన సమయంలో టీవీ, మొబైల్ వంటి పరధ్యానాలు లేకుండా, ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో శ్రద్ధగా గమనించాలి. ఆహారం రుచిని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినాలి. క్యాలరీలపై అవగాహన ఉంచాలి. ఒక పూట ఎక్కువ తీసుకుంటే, తర్వాతి పూట తగ్గించాలి. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయాన్ని అరికట్టడంలో సహాయపడతాయి.

యువత, పిల్లల్లో ఊబకాయం..

'వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్' ప్రకారం, ప్రాసెస్డ్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలు యువత, పిల్లల్లో ఊబకాయానికి ప్రధాన కారణం. అదనంగా, మొబైల్ ఫోన్లు, టీవీలకు అతిగా అలవాటు పడడం, ఆటస్థలాల్లో శారీరక ఆటలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

ఊబకాయం అంటే ఏమిటి?

శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే దాన్ని ఊబకాయం అంటారు. దీన్ని బాడీ మాస్ ఇండెక్స్ (ఆఓఐ) ద్వారా కొలుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం..

18.5 కన్నా తక్కువ: తక్కువ బరువు

18.5?24.9: సాధారణ బరువు

25?29.9: అధిక బరువు

30 కన్నా ఎక్కువ: ఊబకాయం

ఊబకాయానికి కారణాలు

జన్యుపరమైన అంశాలు

అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు

శారీరక శ్రమ లేకపోవడం

వాతావరణ కారణాలు

కొన్ని ఔషధాల వాడకం

ఊబకాయం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు

అధిక బరువు ఉన్నవారికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది:

టైప్?2 మధుమేహం

అధిక రక్తపోటు

గుండె జబ్బులు

ఫ్యాటీ లివర్

మానసిక ఆరోగ్య సమస్యలు

మహిళల్లో గర్భధారణ సమస్యలు

# బీజేపీ బాస్ గా డీకే అరుణ..?



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 8,బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురళీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట.దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట . డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట.దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట. డీకే అరుణకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తే మిగతా నేతలు ఎవరూ వ్యతిరేకించరన్న చర్చ సైతం రాష్ట్ర కార్యాలయంలో సాగుతోందంట.డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అంశంలో పార్టీ అంతర్గత అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలు కూడా ఆమెకు కలిసి వస్తున్నాయట. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడం, అక్కడ నుంచి కాంగ్రెస్ కు చెక్ పెట్టి మహబూబ్ నగర్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలవడం డీకే అరుణకు కలిసి వస్తుందట. కాంగ్రెస్ హోల్డ్ లో ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని సైతం దగ్గర చేసుకునేందుకు డీకే అరుణకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే ఆలోచనలను పరిశీలిస్తున్నారట.అనుకుంటే ఫ్లోర్ లీడర్ గా ఉన్న మహేశ్వర్ రెడ్డిని పక్కన పెట్టి బీజేపీలో ఉన్న బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పాయల్ శంకర్ ను నియమించే అవకాశాలు ఉన్నట్టు చర్చ సాగుతోంది. డీకే అరుణకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం ద్వారా మహిళలను సైతం ఆకట్టుకోవాలన్న ఆలోచనలో ఉన్నట్టు చర్చ సాగుతోంది. మరి జాతీయ నాయకత్వం డీకే అరుణను అధ్యక్షురాలిగా నియమించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## టీటీడీ సిఫార్సు లేఖలపై తెలంగాణ సీఎంవో కీలక ఆదేశాలు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిసిఫార్సు లేఖలపై టీటీడీ గైడ్లైన్స్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు తెలంగాణ సీఎంవో కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై లేఖలన్నీ పోర్టల్ ద్వారా జారీ చేయాలని ఆదేశించింది. పోర్టల్ ద్వారా స్కాన్ చేసి పంపిన లేఖలనే టీటీడీ పరిగణలోకి తీసుకుంటుందని, ఆ లేఖలకే వీఐపీ బ్రేక్ దర్శనాలు, రూ.300 టికెట్ దర్శనాలు కల్పిస్తుందని స్పష్టం చేసింది.

## జడ్పీ భేటీలో పాల్గోన్న మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య ఉండకూడదని, ఉపాధి హామీ పనులలో నాణ్యత లేకపోతే ఫిర్యాదు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జడ్పీ ఛైర్పర్సన్ పిరియా విజయ, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు శంకర్, గోవిందరావు ఉన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందనీ తద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు.

# ఐదు లక్షల్లో ఇందిరమ్మ ఇళ్లు...

**కరీంనగర్(ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 8,)**ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలే నిరుపేదల స్వంత ఇంటి కళను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పించే పనిలో నిమగ్నమైంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పనులను వేగవంతం అయ్యాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులు శరవేగంగా పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 418 చదరపు అడుగుల్లో ఐదు లక్షల వ్యయంతో సింగిల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, లోపల బయట బాత్ రూమ్ ల సౌకర్యంతో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మించారు. త్వరలో వీటిని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. మోడల్ ఇందిరమ్మ ఇల్లును చూపించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది. అయితే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నిలువ నీడలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టే బాధ్యత ప్రభుత్వం చేపట్టింది.ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పునాదులు తీయగా మరికొన్ని గ్రామాల్లో లెంటల్ లేవల్ వరకు నిర్మాణం జరిగింది. అయితే లబ్ధిదారులందరు శరవేగంగా పనులు చేపట్టేందుకు ప్రతి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షా 48 వేల 471 దరఖాస్తులు చేసుకున్నారు.వారందరికీ ఒకేసారి ఇల్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తొలి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాల్లో 2027ఇల్లు మంజూరు చేశారు. అవి త్వరితగతిన నిర్మాణం చేపట్టి పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ప్రస్తుతం అన్నింటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షలతో సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం కష్టమే అంటున్నారు అధికారులు. అయినా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకోవడంతో ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో సింగిల్ బెడ్ రూమ్ హాల్ కిచెన్ లోపల బయట బాత్ రూమ్ లతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఎం గంగాధర్ స్పష్టం చేశారు.పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక మోడల్ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మరో 15 రోజుల్లో కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఐదు లక్షల

# ఏప్రిల్ చివరి నాటికి ఇంటర్ రిజల్ట్స్

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 8,** తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టీజీబీఐఈ).. 2025 సంవత్సరానికి సంబంధించిన ఫలితాలను విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఏప్రిల్ చివరి నాటికి విడుదల చేసే అవకాశం ఉంది. మొత్తం 9 లక్షల 96 వేల 971 మంది పరీక్షలు రాశారు.

వారు, వారి తల్లిదండ్రులు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.ఫస్ట్, సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ బిబఎతివ.ఇఃణణ.ణనీల.తిని ద్వారా తెలుసుకోవచ్చు. ఫలితాలు ప్రకటించాక.. థర్డ్ పార్టీ ఏజెన్సీలు కూడా ఫలితాలను అందుబాటులో ఉంచుతాయి. గత సంవత్సరం ఇంటర్ ఫలితాలను ఏప్రిల్ 24న ప్రకటించారు. 2023కి సంబంధించి ఫలితాలు మే 9న విడుదలయ్యాయి. 2022లో జూన్ 28న ఫలితాలను ప్రకటించారు. అదేవిధంగా 2021లో కూడా జూన్ 28న ఫలితాలను విడుదల చేశారు. 2020లో జూన్ 18న ప్రకటించారు.ఫస్ట్ సెకెండ్ ఇయర్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ బిబఎతివ.ఇఃణణ.ణనీల.తిని ఓపెన్ చేయాలి.ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, బ్రిడ్జ్ కోర్స్ లింకులు కనిపిస్తాయి. దాని పక్కనే రిజల్ట్స్ లింక్ ఉంటుంది3.రిజల్ట్స్ లింక్‌పై క్లిక్ చేయాలి. రిజల్ట్ ఇయర్, ఫస్ట్ లేదా సెకండ్ ఇయర్ సెలెక్ట్ చేసుకోవాలి.క్యాటగిరీ, ఎగ్జామినేషన్ టైప్ సెలెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయాలి. గెట్ మెమోపై క్లిక్ చేసి.. ఫలితాలను చూసుకోవచ్చు..పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఫలితాలు ఓపెన్ అవుతాయి. భవిష్యత్తు అవసరాల కోసం దాన్ని ప్రింట్ తీసుకోవాలి.

35 శాతం సాధించాలి..

ఇంటర్మీడియట్ పరీక్షలు 2025లో ఉత్తీర్ణత సాధించడానికి.. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో కనీసం 35 శాతం మార్కులు సాధించాలి. మొత్తం మీద 35 శాతం మార్కులు సాధించిన వారు ఉత్తీర్ణులుగా పరిగణించబడతారు. ఫలితాలపై సంతృప్తి చెందని విద్యార్థులు రీ వాల్యూయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.ఫలితాల విడుదల తర్వాత, మూల్యాంకనం లేదా మార్కుల విషయంలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే.. వారు ఇంటర్ బోర్డును సంప్రదించవచ్చు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మార్చ్ 5 నుంచి 24 వరకు జరగగా, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చ్ 6 నుంచి 25 వరకూ జరిగాయి.

# దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్

**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 8,** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి.1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది.199 ఎకరాల్లో ఎలాంటి సౌకర్యాలంటే..48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు.వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై–స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు

# కాంగ్రెస్ పార్టీ పదవి వ్యామోహ పిశాచి...

## 370 ఆర్టికల్ (35 ఏ) లతో దేశ సమైఖ్యతకు భంగం కలిగించింది..

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..

**జగిత్యాల(ప్రజాబలం ప్రతినిధి:** ప్రధాని మోదీ పదవి వ్యామోహ పిశాచి అని రష్యా అధినేత పుతిన్ వలే నియంతల దేశాన్ని పాలించాలని ప్రయత్నం చేస్తున్నాడని డీలిమిటేషన్ పేరుతో దేశ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించేందుకు ప్రయత్నం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పదేళ్ల కేంద్రంలో రాష్ట్రములో అధికారానికి దూరం కాగానే కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి రావడానికి కర్ణాటకలో ఐదు గ్యారంటీల పేరుతో తెలంగాణాలో ఆరు గ్యారంటీల పేరుతో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయక చతికిల పడిందని అనంతరం జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఏడు గ్యారంటీల పేరుతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది గ్యారంటీల పేరుతో ముందుకెళ్ళితే మహారాష్ట్ర, ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ చేతిలో గాడిద గుడ్డు పెట్టారని ఏద్దేవా చేశారు. తెలంగాణాలో ఆరు గ్యారంటీల అమలుకై ప్రశ్నించే ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నియంతలా మారి తప్పుడు కేసులు బనాయిస్తుందని అన్నారు. కానీ భారతీయ జనతా పార్టీ ఏరోజు కూడా అధికారంలోకి రావడానికి అడ్డదారులు తొక్క లేదని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఎనిమిది మంది ఎంపీలు గెలిచిన రాష్ట్రానికి తెచ్చిన నిధులు గుండు సున్నా అని వ్యాఖ్యానించడం సిగ్గుచేటని అన్నారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండడం వల్లే పది నెలల్లో 50 వేల కోట్లు నిధులు తేగలిగామని చెప్పిన విషయం పిసిసి అధ్యక్షుడు గుర్తెరగాలి అన్నారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో ఎక్కడ కులాల మధ్య మతాల మధ్య ఘర్షణలు జరగలేదని అన్నారు.బిజెపి అంటేనే జాతీయవాద పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మాత్రం జాతీయ సమగ్రతకు భంగం కలిగించే పార్టీ అని అందుకే స్వాతంత్ర్యం అనంతరం 370 ఆర్టికల్ (35 ఏ) లాంటివి భారత రాజ్యాంగంలో బలవంతంగా చొప్పించి 1975లో ఏమర్జెన్సీ విధించి సెక్యులర్ అనే పదం జోడించి 75 ఏళ్లుగా జాతీయ సమైక్యతకు భంగం కలిగిస్తే వాటిని రద్దు చేసి దేశంలో శాంతి, భద్రతలను నెలకొల్పిన దమ్మున్న నాయకులు నరేంద్రమోదీ అని వారి నాయకత్వంలో బిజెపి దినదినాభివృద్ధి చెందితే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక చౌకబారు విమర్శలు చేస్తుందని అన్నారు.

# ఉత్తర తెలంగాణకు మరిన్ని మౌలిక సౌకర్యాలు

**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఏప్రిల్ 8,** హైదరాబాద్ నగరం నుండి ఉత్తర తెలంగాణ జిల్లాలకు రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఔటర్‌రింగ్ రోడ్డు వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూసేకరణ సమస్యలు ఇంకా వీడడం లేదు.ఈ కీలకమైన ప్రాజెక్టు మొదటి దశలో భాగంగా ప్రైవేటు ఆస్తుల సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ.. రక్షణ శాఖ భూముల బదలాయింపు ప్రక్రియలో జరుగుతున్న జాప్యం ప్రాజెక్టు పురోగతికి అడ్డంకిగా మారింది. కేంద్ర ప్రభుత్వం నుండి సూత్రప్రాయంగా ఆమోదం లభించినప్పటికీ.. భూమిని హెచ్‌ఎండీఏకు అప్పగించే విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడంతో టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ భూసేకరణ ప్రక్రియ పూర్తిగా పూర్తయితేనే టెండర్లు పిలిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)కు అవకాశం లభిస్తుంది.ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫాం వరకు 5.4 కిలోమీటర్ల పొడవైన ఒక ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట అవుటర్ రింగ్ రోడ్డు ఇంటర్‌ఛేంజ్ వరకు 18.10 కిలోమీటర్ల మేర మరో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ఏడాది క్రితమే శంకుస్థాపన చేసింది. శామీర్‌పేట కారిడార్ ప్రాజెక్టు కోసం సుమారు 197 ఎకరాల భూమిని సేకరించాలని అధికారులు ప్రణాళికలు రూపొందించారు.అత్యధికంగా, అంటే 113.48 ఎకరాల భూమి రక్షణ శాఖ నుండి సేకరించాల్సి ఉంది. రక్షణ శాఖ నుండి తీసుకునే భూమికి సమానమైన విలువ కలిగిన భూమిని మరో ప్రాంతంలో ప్రభుత్వం వారికి కేటాయించవలసి ఉంటుంది. ఇప్పటికే హెచ్‌ఎండీఏ పలు ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను రక్షణ శాఖకు ప్రతిపాదించింది. ఈ భూమి గుర్తింపు మరియు బదిలీ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం కారణంగా ప్రాజెక్టు యొక్క మిగిలిన పనులు కూడా నెమ్మదిగా సాగుతున్నాయి.అంతేకాకుండా.. రక్షణ శాఖకు చెందిన భూముల్లో ఒకచోట 5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన తాగునీటి సరఫరా రిజర్వాయర్ .. మరొక చోట 2.5 లక్షల గ్యాలన్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌తో పాటు కొన్ని భవనాలు కూడా ఉన్నాయి. ఈ రిజర్వాయర్‌లకు, భవనాలకు ప్రత్యామ్నాయంగా వేరే చోట స్థలం కేటాయించి అక్కడ కొత్త రిజర్వాయర్‌లు.. భవనాలు నిర్మించి రక్షణ శాఖకు అప్పగించవలసి ఉంటుంది. ఈ సంక్లిష్టమైన ప్రక్రియ మొత్తం పూర్తయితేనే రక్షణ శాఖ నుండి ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో గ్రీన్‌సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు నిర్మాణ పనులతో పాటు భూసేకరణ కోసం మొత్తం సుమారు రూ. 3619 కోట్లు ఖర్చు చేయనున్నారు.ప్యారడైజ్ నుంచి డెయిరీఫాం వరకు నిర్మించనున్న 5.4 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ కోసం హెచ్‌ఎండీఏ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. ఈ టెండర్లను ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో పిలిచారు. ఈ నెల 15వ తేదీన ఈ టెండర్లను తెరవనున్నారు. మొదట.. సాంకేతిక అర్హతలు కలిగిన సంస్థల బిడ్‌లను పరిశీలిస్తారు.ఆ తర్వాత అర్హత సాధించిన సంస్థల ధరల బిడ్‌లను తెరుస్తారు. అత్యల్ప ధరకు కోట్ చేసిన సంస్థ ఎల్1గా నిలిచి ఈ ప్రాజెక్టు పనులను దక్కించుకుంటుంది. ఈ కారిడార్ అందుబాటులోకి వస్తే.. 44వ జాతీయ రహదారిలో మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ వైపు వెళ్లే వాహనాల రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 652 కోట్లు .. భూసేకరణతో కలిపి మొత్తం రూ. 1550 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# నేడు కేంద్ర మాజీ మంత్రి టైగర్ ఆలె నరేంద్ర వర్ధంతి



ఆలే నరేంద్ర అలియాస్ టైగర్ నరేంద్ర అంటే తెలంగాణ ప్రజలకు పరిచయం అవసరం లేని వ్యక్తి...ఆలె నరేంద్ర 1946, ఆగష్టు 21న హైదరాబాదులోని నారాయణగూడలో పుష్పవతి, రామలింగం దంపతులకు జన్మించారు. ఇంటి పేరు ఆలె బదులు అంతా టైగర్ నరేంద్ర అని పిలిచేవారు. స్థానికంగా హైదరాబాదులోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బియస్సీ పూర్తిచేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా పదిహేడేళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో పాల్గొని తీహార్ జైల్లో నెలపాటు శిక్షననుభవించారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18 నెలలపాటు జైల్లో ఉన్నారు. 1969–1972 వరకూ జన్‌సంఘ్‌కు ఫుల్‌టైమర్‌గా పని చేశారు. జనసంఘ్ జనతా పార్టీలో విలీనమైన తర్వాత 1980లో మొదటిసారిగా ఆ పార్టీ అభ్యర్థిగా హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ విభాగములో చెప్పుకోదగిన పాత్ర పోషించారు. నరేంద్ర 2004 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ నుండి బయటికి వచ్చి ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణ సాధన సమితి అనే ఒక రాజకీయ వేదికను ప్రారంభించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పతాకస్థాయిలో ఉన్న దశలో తను స్థాపించన వేదికను కె.చంద్రశేఖరరావు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేశారు. ప్రారంభం నుంచి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన నరేంద్ర 1983 నుంచి 1994 మధ్యకాలంలో భారతీయ జనతా పార్టీ తరఫున ఆంధ్రప్రదేశ్ శాసనసభకు హిమాయత్‌నగర్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎన్నికైనాడు. 1978లో ఖైరతాబాదు నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన పి.జనార్ధనరెడ్డి చేతిలో కేవలం 659 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1980లో హైదరాబాదు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీకి చెందిన కె.ఎస్.నారాయణ చేతిలో పరాజయం పొందారు. 1983లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పి.ఉపేంద్ర పై గెలుపొంది శాసనసభలో అడుగుపెట్టారు. 1985లో మళ్ళీ అదే స్థానం నుంచి పోటీ చేసి కె.ప్రభాకరరావుపై గెలుపొందాడు. 1992లో హిమయత్ నగర్ శాసనసభ నియోజకవర్గంలో గెలుపొంది మూడవసారి శాసనసభలో అడుగుపెట్టాడు. 1994లో తెలుగుదేశం పార్టీకి చెందిన కృష్ణయాదవ్ పై ఓడిపోయాడు.1999లో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు కాంగ్రెస్ పార్టీకి చెందిన బాగారెడ్డిపై విజయం సాధించి తొలిసారి లోక్‌సభ సభ్యులైయ్యారు. 2003 వరకు భారతీయ జనతా పార్టీలో మంచి పేరు సంపాదించుకొని అభిమానులచే టైగర్‌గా పిలుపించుకున్నాడు. ప్రత్యేక తెలంగాణా వాదంతో కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన పార్టీలో చేరి ఆ పార్టీలో రెండో ముఖ్య నాయకుడిగా వ్యవహరించారు. 2004లో మళ్ళీ మెదక్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి భారతీయ జనతా పార్టీకు చెందిన పి.రామచంద్రారెడ్డిపై 1,23,756 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండో పర్యాయం లోక్‌సభలో అడుగుపెట్టడమే కాకుండా మే 23 న కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యుపిఏ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిపదవిని పొందారు.నకిలీ వీసా కేసులో చిక్కుకొని ఏప్రిల్ 2007లో తెలంగాణా రాష్ట్ర సమితి నుంచి బహిష్కృతుడై , ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి (నరేంద్ర) అనే కొత్త పార్టీని స్థాపించాడు. ఆ పార్టీకి జనాదరణ లభించకపోవడంతో 2008 జనవరి 8న హైదరాబాదులో మాయావతి సమక్షంలో బహుజన సమాజ్ పార్టీలో చేరారు. అమెరికాతో అణుఒప్పందం విషయంలో వామపక్షాలు యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్న పిదప జరిగిన పరిణామాలతో నరేంద్ర యు.పి.ఏ.ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ఆ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. 2009 ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైయ్యాడు. అనంతర కాలంలో భారతీయ జనతా పార్టీలో చేరి పనిచేశాడు.అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌కు చెందిన నాంపల్లి లోని కేర్ ఆసుపత్రిలో ఏప్రిల్ 9, 2014న మరణించారు.




# ఏసీబీ వలలో చింతలపాలెం ఎస్సై

**సూర్యాపేట(ప్రజాబలం ప్రతినిధి:** చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడులు జరిగాయి. చింతలపాలెం మండలం కిష్టాపురం రేషన్ డీలర్ సైదా నుంచి 10,000 లంచం తీసుకుంటూ ఎస్ఐ అంతిరెడ్డి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయాడు. పిర్యాదు దారుడిని అరెస్టు చేయకుండా వుండడానికి అయన 15 వేలు లంచం డిమాండ్ చేసారు. అందులో ముందుగా పది వేలు తీసుకుంటున్నప్పుడు ఏసీబీ అధికారుల దాడి చేసి పట్టుకున్నారు. కెమికల్ టెస్ట్‌లో లంచం రుజువు కావడంతో ఎస్ ఐ ని అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టుకు తరలించారు.

## మద్యం స్కాంపై. సిట్ వేసిన రోజు తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం : మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి ఏప్రిల్ 8 వైసిపి హయాంలో మద్యం అవినీతిపై?సిఐడి విచారణ జరుగుతోందని ఎపి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పేర్ని నాని కారుకూతలు కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కొల్లు మీడియాతో మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం.. మద్యం విక్రయాల్లో అవినీతికి పాల్పడిందని చెప్పారు. మద్యం స్కాంపై సిట్ కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు. సిట్ వేసిన రోజు తాడేపల్లిలో ఫైల్స్ దగ్ధం చేశారని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## మొక్కజొన్న రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం దొండపాడు గ్రామంలో అకాల వర్షంతో పొలం కల్లాల్లో తడిసిన మొక్కజొన్నలు తడిసిన మొక్క జొన్నను పంటను అధికారులతో కలిసి పరిశీలించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం తో రైతు నష్టపోవటం బాధాకరమని కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటాం గిట్టుబాటు ధర ఉన్నప్పటికీ అకాల వర్షం రైతులకు తీరని నష్టం చేసింది సీఎం దృష్టికి కూడా తీసువెళ్లి అధికారులతో చర్చించి మార్క్ ఫెడ్ ద్వారా తడిసిన మొక్క జొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కూటమినేతలు పాల్గొన్నారు.



## పిడుగురాళ్లలో టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ



పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం పిడుగురాళ్ల మండలంలోని మండల కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిల సమక్షంలో బూత్ ఇంచార్జ్ లకు టెలిగ్రామ్ బాట్ ద్వారా స్కాన్ చేసి సభ్యత్వం కార్డులను పంపిణీ చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్వేశ్వరరావు, పాండురంగ శీను, సాంబశివరావు, ఆదినారాయణ, చెన్నారావు తో పాటు, పిడుగురాళ్ల మండలం కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు పార్టీ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుతుంది : మంత్రి సత్యకుమార్



అమరావతి ఏప్రిల్ 8 తల్లిపాలతో బిడ్డకు రోగనిరోధకశక్తి పెరుగుతుందని ఎపి వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. అనంతపురం సర్వజనాస్పత్రిలో తల్లిపాల బ్యాంకును సత్యకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లిపాలు తాగిన బిడ్డలకు గర్భాశయ, రొమ్ము కాన్సర్ల ముప్పు ఉండదన్నారు. పది నెలల్లోనే ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ చేపట్టామని, సమస్యలు పరిష్కరిస్తున్నామని సత్యకుమార్ చెప్పారు. బోధనాసుపత్రుల్లో సిబ్బంది ఖాళీల వ్యవహారం వైసిపి ప్రభుత్వం నిర్లక్షమేనని మండిపడ్డారు. వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి శ్రీసత్యసాయి జిల్లాకు ఎందుకు వస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. జగన్ రాజకీయం చేయడానికే పాపిరెడ్డిపల్లికి వస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతలు బాగున్నాయనే..పర్యటనలతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో కుట్రలు పెంచడానికే జగన్ ఈ పర్యటన చేస్తున్నారని సత్యకుమార్ ఆరోపణలు చేశారు.

## టీడీఆర్ కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టాలి

### జిల్లా ఇంఛార్జి మంత్రి అనగానిని కలిసిన టీడీపీ నేతలు

### గత వైసీపీ ప్రభుత్వం అక్రమాలపై ఫిర్యాదు

తిరుపతి: తిరుపతి మున్సిపాలిటీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని రెవెన్యూ శాఖామంత్రివర్యులు, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్‌కు తిరుపతి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. తిరుపతికి విచ్చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలిసి ప్రజా సమస్యలపై మంగళవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నర్సింహ యాదవ్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, ఊకా విజయ్‌కుమార్, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, జె.బి.శ్రీనివాస్, శ్రీధర్ వర్మ, హేమంత్ రాయల్ తదితరులు కలిసి గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వివరించారు. తొలుత శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యాలయంలో 2019-24 మధ్యలో జరిగిన అవినీతిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించినా దానిపై నేటికీ ఎలాంటి స్పందన లేదని, తుడా మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రోడ్లు నిర్మించి నాణ్యత లేకుండా పనులు చేసిన కాంట్రాక్టర్లకు విచారణ పూర్తయిన తర్వాతే బిల్లులు చెల్లించాలని మంత్రిని కోరారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి నష్టపోయిన బాధితులందరికీ న్యాయం చేయాలని విన్నవించారు. మంత్రి అనగాని బదులిస్తూ ప్రజాసమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతీ ఒక్క బాధితుడికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## స్కానింగ్ సెంటర్లుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్



జగిత్యాల, జిల్లాలో స్కానింగ్ సెంటర్లుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సూచించారు.మంగళవారం రోజున జిల్లా అద్వయిజరీ కమిటి (పీసీ మరియు పీఎన్డీటీ యాక్ట్ 1994) సమావేశం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కే. ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో దరఖాస్తు చేసుకున్నటువంటి మూడు నూతన స్కానింగ్ రిజిస్ట్రేషన్ సెంటర్స్ మరియు 10 రెన్యువల్ సెంటర్స్ కు అనుమతి ఇచ్చే విషయం గురించి సలహా సంఘ సభ్యులతో చర్చించారు. కమిషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిబంధనలు అతిక్రమించిన మూడు స్కానింగ్ సెంటర్లకు జరిమానా విధించడం తోపాటు హెచ్చరిక నోటీసులు జారీ చేయడం గురించి వివరించారు.ఆనంతరం మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం అమలవుతున్న నియమ నిబంధనలను కమిటీ తో చర్చించారు.ప్రతినెల ఫామ్ యాఫ్ మరియు ఆన్లైన్ పోర్టల్ లో పొందు పరుచాలన్నారు. 5వ తారీఖు లోపల వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఆనంతరం సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్. కనకదుర్గ మాట్లాడుతూ గర్భవతిగా నమోదు అయినప్పటి నుండే ఆశా కార్యకర్తలు ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేయవలేనని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 78 స్కానింగ్ సెంటర్స్ అనుమతి పొంది ఉన్నాయిని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సి హెచ్ ఐ డాక్టర్ ఏ శ్రీనివాస్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ కనకదుర్గ,డాక్టర్ విశ్వభారతి, డాక్టర్ సాయి సుధా,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణ చందర్ ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణా రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తౌటు రామచంద్రం,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్,తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలం నీటి సమస్య రాకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి

### కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

ఎండాకాలం నీటి సమస్య పై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్,అడిషనల్ కలెక్టర్ లత



కోరుట్ల, ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీలలోని 59 వార్డులకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ అన్నారు.. మంగళవారం కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎండాకాలం నీటి సమస్య రాకుండా ఏర్పాట్లపై మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సంజయ్,అడిషనల్ కలెక్టర్ బి ఎస్. లత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు బీఆర్ఎస్ హాయంలో కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు...వార్డులలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు...నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు...వాటర్ పైప్లైన్ గ్యాప్స్ ,లీకేజీస్ గుర్తించి వాటిని మరమ్మత్తులను చేయాలని తెలిపారు.. మిషన్ భగీరథ వాటర్ ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి నీరు ఎక్కువగా అందించేలా చూడాలని తెలిపారు.. నీటి సరఫరా తక్కవగా ఉన్న వార్డు లలో ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలన్నారు..ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్,మున్సిపల్ డి.ఈలు, ఏ.ఈలు, మిషన్ భగీరథ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు...

## 400 ఎకరాలు కాదు అని దాని వెనుక వేల ఎకరాల భూకుంభ కోణం ఉంది

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 8** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో భారీ భూకుంభకోణాన్ని బయటపెడతానని హెచ్చరించారు. 400 ఎకరాలు కాదు అని దాని వెనుక వేల ఎకరాల భూకుంభ కోణం ఉందని ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో బిజెపి ఎంపి కూడా ఉన్నారని, రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు.ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే, మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని కెటిఆర్ చురకలంటించారు. కాంగ్రెస్, బిజెపిలకు ఉమ్మడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్‌ని కాపాడుతోంది కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అని విమర్శలు గుప్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిజెపి ఇచ్చిన అచ్చే దిన్ వచ్చిందని, ఎన్ డిఎ ప్రభుత్వం ఒకే రోజు హ్యాట్రిక్ సాధించిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం ఎల్‌పిజి సిలిండర్ల ధరను రూ.50 పెంచడంతో పాటు పెట్రోల్, డీజిల్ కు అదనంగా రెండు రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని విధించిందని కెటిఆర్ ధ్వజమెత్తారు. స్టాక్ మార్కెట్ లో ఒక్క రోజులోనే 19 లక్షల కోట్ల సంపద ఆవిరైపోయిందని మండిపడ్డారు. ఇది అచ్చే దిన్ నుంచి

## కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు కోసం

### స్థలాలు పరిశీలించిన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ ఇంచార్జిలు





బద్వేలుకడపలో మే నెలలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు కోసం సోమవారం నాలుగు చోట్ల స్థలాలు పరిశీలించారు ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మే 28 29 30 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు జరుగుతుంది ఇందుకోసం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్ రాంప్రసాద్ రెడ్డి సవితమ్మ ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్ యాదవ్ నంద్యాల వరదరాజుల రెడ్డి చైతన్య రెడ్డి జమ్మలమడుగు పార్టీ ఇంచార్జి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి బద్వేలు టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర'

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



అహ్మదాబాద్ ఏప్రిల్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మంగళవారం ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి భిన్నమైనదని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ ఆయన వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్ల్యుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని కూడా ఆరోపించారు. 'మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోంది' అని ఆయన పేర్కొన్నారు.సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్ర్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి.వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయి' అని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. ఆయన ఏదైనా సలహా తీసుకోవలసి వస్తే స్వయంగా పటేల్‌జీ ఇంటికి వెళుతుండేవారు. పటేల్‌జీ సౌకర్యార్థం సిడబ్ల్యుసి సమావేశాలను ఆయన నివాసంలో నిర్వహించారు' అని ఖర్గే తెలియజేశారు. పటేల్ సిద్ధాంతం ఆర్‌ఎస్‌ఎస్ భావాలకు విరుద్ధమైనదని, ఆయన ఆ సంస్థను నిషేధించారు కూడా అని ఖర్గే స్పష్టం చేశారు.'ఇప్పుడు ఆ సంస్థ వ్యక్తులు సర్దార్ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం' అని ఖర్గే పేర్కొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదు' అని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించింది.వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాది లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారు' అని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు.

## రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలి..

**రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**

**పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలోని మూడు గ్రామాలు.**

**ఇప్పటికే పని మొదలు పెట్టిన అగ్రి, హార్టీ కల్చర్ అధికారులు**

**పైలట్ ప్రాజెక్టును సక్సెస్ చేయడానికి త్వరలో కోర్డినేషన్ కమిటీ**

**.రైతులను ఉద్యాన వన పంటల వైపు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి.**

**ఉద్యాన వన పంటలకు రాయితీలపై యాత్రపరికరాలు, డ్రిప్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.**

**రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.**



**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** యాచారం మండలంలోని మూడు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద సాగువిస్తీర్ణం పెంచాలని వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. సూచించారు. దానికి సంబంధించి రైతు కమిషన్ కార్యాలయంలో ఈ రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, గడుగు గంగాధర్ తోపాటు మెంబర్ సెక్రెటరీ గోవిందు వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, నాబార్డ్ అధికారులు, కమిషన్ డీఏవో సంధ్యారాణి, అగ్రికల్చర్ అధికారి హరి వెంకట ప్రసాద్, ఎన్జీవోల ప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచడానికి పైలట్ ప్రాజెక్టు యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడెం, మొండి గౌరెల్లి, చౌదరి గూడ గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు అధికారులు వివరించారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, ఆకు కూరలు పండించే రైతులకు ప్రభుత్వం నుండి ఏమి కావాలి అనేది గుర్తిచడం జరిగిందన్నారు. ఉద్యానవన పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం, నీటి వనరులు తక్కువగా ఉంటాయి కాబట్టి నీటి వినియోగం తక్కువగా ఉన్న పంటల సాగుచేయాలని సూచించారు. దానికి తగ్గట్టుగా అధికారులు రైతులకు దిశానిర్దేశం చేయాలన్నారు. ఈఖూ లను ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలన్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా కూరగాయలు ఆకుకూరలు పండ్లు పూలతోటల సాగు విస్తీర్ణం పెంచే దిశగా అధికారులు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. ఉద్యాన వన పంటలకు రాయితీలపై యంత్ర పరికరాలు, డ్రిప్ లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిదంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు కమిషన్ ఆధ్వర్యంలో ఒకటిరెండు రోజుల్లో అధికారుల కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. వ్యవసాయ, ఉద్యానవన శాఖల తోపాటు మార్కెటింగ్, నాబార్డు, ఎన్జీవో ప్రతినిధులు ఉండనున్నారు. రైతు కమిషన్ నుండి ఒక అధికారికి కమిటీలో చోటు కల్పించనున్నారు. ఈ కమిటీ రంగారెడ్డి జిల్లాలో యాచారం మండలంలోని మూడు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు విజయవంతం చేయడానికి పనిచేయనుంది.

## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి.

### కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి నగరంలో ప్రజలకు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 17 వార్డు లో గల దాసరి మఠం, పలణి థియేటర్ సందు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు చోట్ల బోర్లు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. వినియోగంలో లేని బోర్లలోని నీరు త్రాగడం వలన వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. వినియోగిస్తున్న వాటిని మరమ్మతులు చేయించాలని అన్నారు. అలాగే ప్రజలకు సురక్షితమైన నీరు అందించేలా అధికారులు చూడాలని అన్నారు. ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వీధికి, ఇంటికి చెత్త బండి వెళ్ళి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ మహేష్, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజా రాజధాని అమరావతిలో సీఎం ఇంటికి శంకుస్థాపన

### బుధవారం ఉదయం సీఎం కుటుంబసభ్యుల భూమి పూజ

### వెలగపూడి సచివాలయం వెనక ఈ9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం

### అమరావతికి ఒక భరోసా, నమ్మకంగా ఉండాలని సీఎం నిర్ణయం

అమరావతి, ఏప్రిల్ 8 : ప్రజారాజధాని అమరావతి రూపకర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... రాజధాని ప్రాంతంలో సొంతింటి నిర్మాణానికి పూనుకున్నారు. విభజన తరువాత అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించిన చంద్రబాబు... ఇదే ప్రాంతంలో నివాసం ఉండి పాలన సాగించారు. రాజధాని నిర్మాణం ప్రథమ ప్రాధాన్యంగా భావించిన చంద్రబాబు... 2019 వరకు భూసేకరణ, డిజైన్లు, నిర్మాణాలపైనే దృష్టిపెట్టారు. ఈ పనుల్లోపడిన చంద్రబాబు నాడు సొంతి ఇంటి గురించి ఎక్కువగా దృష్టిపెట్టలేదు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తొలి రోజు నుంచే అమరావతిపై దృష్టి సారించారు. రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి నుంచి దేశంలోనే గొప్ప రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే పని మొదలుపెట్టారు. దీనిలో భాగంగా అమారవతిలో నిలిచిపోయిన పనులను మళ్లీ పట్టాలు ఎక్కించారు. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.... నిర్మాణాలు ప్రారంభించారు. దేశ, విదేశీ సంస్థలను అమరావతికి రప్పించి....ఆంధ్రులు గర్వపడేలా రాజధానిని తీర్చిదిద్దుతున్నారు.

అమరావతికి సరికొత్త శోభ :

అమరావతి పనులు గాడిన పడడం, మళ్లీ బ్రాండ్ పునరుద్ధరణతో చంద్రబాబు తన సొంతి ఇంటి వ్యవహారంపైనా దృష్టిపెట్టారు. దీని కోసం వెలగపూడి సచివాలయం సచివాలయం వెనక ఈ9 రహదారి పక్కనే భూమి కొనుగోలు చేశారు. నేడు ఆ స్థలంలో ఇంటి నిర్మాణానికి బుధవారం ఉదయం సీఎం తన కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేయనున్నారు. స్వయంగా సిఎం కూడా ఇదే ప్రాంతంలో సొంతి ఇంటి నిర్మాణం చేపడడంతో.... ఈ ప్రాంతం ప్రజలతో పాటు.... అందరిలో ఒక నమ్మకం, భవిష్యత్తై భరోసా కలగనుంది. రాజధాని ఎంపిక నాటినుంచి తరువాత జరిగిన ప్రతి పరిణామంలో ప్రజల భాగస్వామ్యానికి చంద్రబాబు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. అమరావతిపై అనేక కుట్రలు జరిగిన సమయంలో.... రాజధాని రైతులకు, ప్రజలకు చంద్రబాబు మద్దతుగా నిలిచారు. ఇప్పుడు స్వయంగా ఇదే ప్రాంతంలో సొంతిల్లు నిర్మించుకోవడంతో రాజధాని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.


## పీ4ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థ

### ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా 'స్టేట్ లెవెల్ సొసైటీ'

### కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు 'మార్గదర్శి'లను గుర్తించాలి

### పీ4 సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 8 : పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 'జీరోపావర్టీ–పీ4' కార్యక్రమాన్ని విస్తృత పరిచేలా పటిష్ట వ్యవస్థను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించి 'స్టేట్ లెవెల్ సొసైటీ'ని ఏర్పాటు





చేస్తోంది. దీనికి ముఖ్యమంత్రి చైర్‌పర్సన్‌గా, డిప్యూటీ సీఎం వైస్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. అలాగే సీఈవో, డైరెక్టర్... వారికి అనుసంధానంగా కాల్ సెంటర్, టెక్ టీమ్, ప్రోగ్రాం టీమ్, వింగ్ టీమ్ ఉంటాయి. జిల్లా చాప్టర్‌కు జిల్లా మంత్రి చైర్‌పర్సన్‌గా, నియోజకవర్గ చాప్టర్‌కు ఎమ్మెల్యే చైర్‌పర్సన్‌గా, గ్రామ, వార్డు స్థాయిలో సెక్రటేరియట్ చాప్టర్లకు చైర్‌పర్సన్‌గా పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు ఉంటారు. రాష్ట్ర స్థాయి సొసైటీ ఏర్పాటు, పీ4 పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రతి జిల్లా కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యేలు మార్గదర్శిలను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని చెప్పారు. దాతలు ఎవరెవరు ఎంత మొత్తం ఇచ్చారు... ఇంకెంత సాయం 'బంగారు కుటుంబాలు'కు అవసరం అవుతుంది వంటి విషయాలు అన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో పారదర్శకంగా ఉంటుందని, పీ4పై విశ్వాసం మరింత పెరుగుతుందని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 5 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం : ఆగస్ట్ 15 కల్లా 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి, బంగారు కుటుంబాల నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో... ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4 ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుందని చెప్పారు. ఆగస్ట్ నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను నిర్దేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.

## వటపత్రశాయి అలంకారంలో కోదండరాముని వైభవం



తిరుపతి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు మంగళవారం ఉదయం వటపత్రశాయి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

పురాణాల ప్రకారం.. జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు.

## రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని ఆందోళన

### తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ఆనందపురం మండలంలోని వేముల వలస పంచాయితీ పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు నుంచి భీమునిపట్నం గొల్లలపాలెం వరకు చేయనున్న రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రైతులు ఆనందపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి పాల్గొని మాట్లాడుతూ

మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్ మెంట్ మాస్టర్ ప్లాన్లో భాగంగా ఇటీవల భీమిలి క్రాస్ రోడ్డు నుంచి గొల్లలపాలెం వరకు 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పరిసర ప్రాంత ప్రజలకు పబ్లిక్ నోటీసులు కూడా జారీ చేశారు. కాగా 200 అడుగుల వెడల్పున రోడ్డు అవసరం లేదని స్థానిక ప్రజలు, రైతులు అంటున్నారన్నారు.. భీమిలి క్రాస్ రోడ్డు నుంచి రోడ్డుకు ఇరువైపుల గల బొడ్డపాలెం, గొల్లలపేట, మన్యాలపేట తదితర ప్రాంతాలలో సుమారుగా 200 కుటుంబాలు చిన్న, చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. రోడ్డు వెడల్పు పనులు వలన వాళ్లందరూ రోడ్డును పడతారన్నారు. గతంలో ప్రకటించిన మాదిరిగా 100 అడుగులు లోపు వెడల్పు ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారన్నారు. వారి ఆందోళనకి మద్దతుగా సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు.

# కలం కార్మికులకు కన్నీరు పెట్టించిన ఘనత కేసీఆర్ దే

### -అదే బాటలో రేవంత్ సర్కార్
### -పాలకుల నిర్లక్ష్యంపై పోరాటం తప్పదు
### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**మహబూబ్ నగర్(ప్రజాబలం ప్రతినిధి: ఏప్రిల్ 07:**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జర్నలిస్టులకు కన్నీరు పెట్టించిన ఘనత గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్ నగర్ లోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సూర్య దినపత్రిక బ్యూరో శివకుమార్ నేతృత్వంలో వివిధ పత్రికలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పట్ల గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తే పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు.

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా వ్యవస్థాపక సభ్యుడు యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ మొయిజ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఫీక్ ,జిల్లా కార్యనిర్వాహక కమిటి సబ్యులు సుకుమార్ ,రామకృష్ణ ,నరసింహ ఆరగిద్ద అనీల్ కుమార్ ,దాస్ ,దిలీప్ , మల్లికార్జున్ గౌడ్,కృష్ణ యాదవ్, విజయ్ కుమార్. కె ,కృష్ణ కె. ఓం ప్రకాష్,జగదీష్ ,ఇలియాస్,ఎస్ ఆనంద్ బాబు,కామరాజు

# సన్న బియ్యం పంపిణీ చేసిన పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల, సింగూర్, పెద్దరెడ్డిపేట్ మంతూర్, రాయపాడు, మిన్పూర్, గ్రామాలలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, సన్న బియ్యం పతాకాన్ని పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దావూద్, ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి పాల్గొని, రేషన్ దుకాణం లో ముందుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు, అనంతరం పెద్దారెడ్డిపేట రేషన్ డీలర్ దుర్గయ్య, పుల్కల్ మండల తాసిల్దార్ వంశీకృష్ణకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డికి శాలువాతో సన్మానించారు, అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఎక్కడలేని విధంగా సన్న బియ్యం పథకాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో, ప్రారంభించారని రాష్ట్ర ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల తాసిల్దార్ వంశీకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఉపాధ్యక్షుడు తలారి అంజయ్య, నాయకులు గొంగులూరు రామచంద్ర రెడ్డి,పి,లక్ష్మారెడ్డి, గోవర్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రతాప్, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

# మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్

### ప్రతి మండలంలో 2 షాపుల చోప్పున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం
### మహిళా సంఘాల ద్వారా ఎరువుల విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్- 08 (ప్రజాబలం ప్రతినిధి)**మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మహిళా సంఘాల ద్వారా ఎరువుల %ం% విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డీగ్రి లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్ , ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు.మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారినీ సంప్రదించాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు , విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు.మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్ ల ఏర్పాటు చేస్తే ఎరువుల కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ - పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ మండలాల ఏ.పీ.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

# సరపల్లిలో బంగారం వెండి నగదు చోరీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 8, ( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: తాళం వేసి ఉన్న ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి, బంగారం,వెండి, ఆభరణాలు నగదు, ఎత్తుకుపోయిన సంఘటన ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని, సరాపల్లిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుందని పుల్కల్ (ఎస్ ఐ ) క్రాంతి కుమార్ పాటిల్, కథనం ప్రకారం ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి, గ్రామానికి చెందిన వంజరి స్వాతి, ఇంటిలో జరిగింది,జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న, సంతోష్ భార్య పిల్లలతో గ్రామంలో అద్దెకు ఉంటున్నారు, కుటుంబ సభ్యులందరూ, ఆదివారం సాయంత్రం హత్నూర మండలం మాదారం గ్రామానికి, దత్తాత్రేయ స్వామి వారి ఆలయాన్ని దర్శించుకునేందుకు వెళ్లి రాత్రి ఆలయంలోనే బస చేశారని, అయితే సోమవారం ఉదయం 6:30 గంటలకు వారి ఇంటికి చేరుకోగా,చూస్తే ఇంటి తాళం పగలగొట్టిన దృశ్యాలు చూసి కంగుతిని ఇంట్లోకి వెళ్లి చూడగా సామాను చిందరవందరంగా పడి ఉండటంతో పాటు, బీరువాలో దాచిన తులం బంగారం, నగలు, 29, తులాల వెండి,పట్టీలు, 20వేల రూపాయలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు, ఇది జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే ఎస్,ఐ, క్రాంతికుమార్ పాటిల్, క్లూస్ టీంతో,సంఘటన స్థలానికి చేరుకొని,దుండగుల వేలిముద్రలను, ఇతర ఆధారాలు సేకరించి,కేసునమోదుచేసి,దర్యాప్తుచేస్తున్నట్లు,ఎస్,ఐ, వివరిచారు...

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం రోజున భక్తులు పోటెత్తినారు. సోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు మంగళవారం వేకువజాము నుండి నెత్తిన బోనాలతో, చేతులలో వేప ఆకులతో, డప్పు సప్పుల మధ్య, లయబద్ధంగా నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి, భక్తులు తమ తమ మొక్కలను చెల్లించుకున్నారు. బత్తిపోచమ్మ ఆలయం చిన్నదిగా ఉండడం, ఒక ఎకరం విస్తీర్ణంలో బద్ది పోచమ్మ ఆలయ విస్తీర్ణంలో భాగంగా అభివృద్ధి పనులు జరుగుతుండడంతో, బోనాలతో వచ్చిన మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఒకవైపు ఎండ వేడిమి, మరొకవైపు నెత్తిన బోనం, సంకల పిల్లాపాపలతో, ఒక చేతిలో ముల్లె మూటలతో క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండి తమ తమ మొక్కలు చెల్లించుకుని, తమ పిల్లాపాపలను, తమ పాడి పశువులను, చల్లంగా చూడు బద్ది పోచమ్మ తల్లి అని వేడుకొని బద్ది పోచమ్మ అమ్మవారి దీవెనలు తీసుకొన్నారు. సందట్లో సడే మీ అన్నట్లు బద్ది పోచమ్మ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే కాంట్రాక్టర్ సిబ్బంది అందిన కాడికి దోచుకుని, తమ జేబులు నింపుకున్నారు. రాజన్న ఆలయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండడంతో భక్తులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

# బొల్లారంమాజీ సర్పంచ్ అనారోగ్యంతో కన్నుమూత.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ ఇట్టి రెడ్డి నారాయణరెడ్డి అనారోగ్యంతో కన్నుమూసిన విషాద సంఘటన బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఇట్టిరెడ్డి నారాయణరెడ్డి టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సమయంలో 1986-93 సంవత్సరం మధ్యకాలంలో బొల్లారం గ్రామ సర్పంచ్ గా విశిష్టమైనటువంటి సేవలందించారు. అయితే గత కొంతకాలంగా నారాయణరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రోజున మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో ఎంతో కలివిడిగా ఉండే గ్రామ మాజీ సర్పంచ్ మృతి చెందడంతో పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన గ్రామానికి చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను స్మరించుకొని నివాళులు అర్పిస్తున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలను కన్నీటి నివాళుల మధ్య నిర్వహించారు.

# 191 కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**3 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో 240 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.**

**కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ముస్తాబాద్,( ప్రజాబలం ),** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

యాసంగి( రబీ) పంట కొనుగోలులో భాగంగా మహిళా సంఘాల ద్వారా191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ముస్తాబాద్ మండలంలోని గూడెం, నామాపూర్, పోతుగల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలలో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్లో సిరిసిల్ల జిల్లా పరిధిలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాలకు 191 కొనుగోలు కేంద్రాల కు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల42, మెప్మ ద్వారా 6, డీసీఎంఎస్ ద్వారా 1, మొత్తం240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్టు కలెక్టర్ తెలిపారు. వేసవికాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడి క్లీనర్, తేమ యంత్రాలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తలారి రాణి, డి ఆర్ డి ఓ శేషాద్రి, పౌరసరఫరాల మేనేజర్ రజిత, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో బీరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ( సిరిసిల్ల) లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ కోరారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినిలు కళాశాలలో అందుబాటులో ఉన్న బిఏ ( హెచ్ ఈ పి ), బి జెడ్ సి, బీ జెడ్ సి బీకాం,( జనరల్), బీకాం ( సి ఎ ) ఎంపీసీ, ఎంపీసీఎస్, గ్రూపులలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. కళాశాలలో విద్యార్థినీలకు ఎన్సిసి, స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ అవకాశాలతో పాటు వృత్తివిద్య కోర్సులు, ఉన్నత విద్య కోసం ఉచిత శిక్షణ ఇస్తామని వివరించారు. ప్రవేశాల కోసం సెల్ నెంబర్లు 9110585202,9985607074,9550267058, నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

## వేములవాడలో కోనో కార్పస్ చెట్లను తొలగించాలి, సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్, కడారి రాములు డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), 8-4-2025** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా విషవృక్షాలుగా పేర్కొంటూ నిషేధించబడినటువంటి కోనో కార్పస్ చెట్లను వీధులలో, గ్రామాలలో హరితహారం లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఈ కోనొ కార్పస్ చెట్ల వలన మానవులకు ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, అనారోగ్యాలు వస్తాయని వైద్యులు సైతం చెప్పినప్పటికీ ఈ చెట్లను తొలగించకపోవడం విడ్డూరంగా ఉంది అన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, వేములవాడ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్లకు కొనో కార్పస్ చెట్లను తొలగించాలని ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్లు, స్థానిక శాసనసభ్యుడు కోనొ కార్పస్ చెట్లపై దృష్టి సారించి వాటిని తొలగించాలని అయిన డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలో బైపాస్ రోడ్లలో డ్రైనేజీలు నిర్మించారని, అట్టి డ్రైనేజీల పైన బిల్లలు పోయడం మరిచారని, ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని అట్టి డ్రైనేజీలపై బిళ్ళలు వేయాలని ఆయన ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి, క్రాంతి, శ్రీను, మల్లేశం, నరసయ్య తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పర్యటనలో భద్రతా వైఫల్యం

తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడారు.. – వైయస్ జగన్ ముందుగా సమాచారం ఇచ్చే రామగిరికి వెళ్లారు. మాజీ సీఎంకు కనీస భద్రత కల్పించాల్సిన బాధ్యత లేదా? ఆయన ప్రతి పర్యటనలోనూ పోలీసుల తీరు ఇదే రకంగా ఉంది. కూటమి ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు వైయస్ జగన్ భద్రతను పట్టించుకోవడం లేదు: ఎ రామగిరిలో హెలికాప్టర్ విండ్‌షీల్ట్ ధ్వంసంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ముందుస్తు సమాచారంతోనే వైయస్ జగన్ పర్యటించినా పోలీసులు కనీస బందోబస్త్ కూడా ఏర్పాటు చేయకపోవడం వెనుక కుట్ర ఉందా అనే సందేహం కలుగుతోందని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..ఇటీవల రామగిరి ఎంపీపీ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు చేసిన దౌర్జన్యాలు, అరాచకాల నేపథ్యంలో పాపిరెడ్డిపల్లిలో వైయస్ఆర్‌సీపీ నాయకుడు కురుబ లింగమయ్య దారుణ హత్యకు గురయ్యాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ గారు పాపిరెడ్డిపల్లికి వెళ్ళారు. ఆయన పర్యటనలో రాష్ట్రప్రభుత్వ వైఖరీ, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. హెలికాప్టర్‌లో జగన్ గారు ఆ ప్రాంతానికి వెడితే, హెలిప్యాడ్‌లో నిలిచిఉన్న హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయిందంటే పోలీసులు ఏ మేరకు భద్రత కల్పించారో అర్థం చేసుకోవచ్చు. రెండు రోజుల ముందే ఈ పర్యటన ఉంటుందని అన్ని ప్రభుత్వ విభాగాలకు సమాచారం ఇచ్చి, అనుమతులు తీసుకున్న తరువాతే హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్ళారు. హెలిప్యాడ్‌కు భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మాజీ సీఎం, దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడుగా వైయస్ జగన్ పర్యటనకు వెడుతుంటే ఏ మేరకు భద్రత కల్పించాలనే అంచనా పోలీస్ యంత్రాంగానికి లేదా? కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలోని నాయకుడికి కల్పించే భద్రత ఇదేనా? ఒక మాజీ సీఎంకే రక్షణ కల్పించలేకపోతే రాష్ట్రంలో సామాన్యులకు ఏం రక్షణ కల్పించగలరు?

## పట్టిమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసి, బొంగును తీసుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు.



**రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి, కొనరావుపేట, ( ప్రజాబలం ),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో రాత్రి గుర్తు తెలియని దుండగులు కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసి, ఇనుప పైపును తీసుకెళ్లడంతో కోనరావుపేట మండల వ్యాప్తంగా ఈ విషయం చర్చనీయాంశమైంది.

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వట్టిమల్ల గ్రామంలో సోమవారం రోజు పర్యటించిన రోజు అదే రాత్రి ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది.

ఇట్టి విషయమై సమాచారం అందుకున్న కోనరావుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజ్లు పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పాలకవర్గం లేక సతమతం అవుతున్న ప్రజలు

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పరిధిలో అరేంపుల గ్రామంలో గల శ్రీనిది టౌన్ షిప్ 2018 లొ ప్రారంభమైంది అప్పటినుంచి గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం అక్కడ నివసించే ప్రజలు ఇంటి పన్ను చెల్లిస్తూ ఉన్నారు కాని ఇంటి పన్ను వసూలు చేసేటప్పుడు తప్ప మిగతా రోజులలో అధికారులు వాళ్ళకు కావలసిన దేని గురించి పట్టించుకోవడం లేదు ఒక పక్క పాలకవర్గం లేక వారి బాధలు చెప్పుకునే పరిస్థితి లేక కుమిలిపోతున్నారు వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక అక్కడ ప్రజలు సతమతమవుతున్నారు ఉదాహరణకి టౌన్ %ంష్త్రజజూ% లొ గత 15 రోజుల క్రితం వెంచర్ మధ్యలో గల విధి లేటు పోయినది దాని గురించి ఎన్నిసార్లు అధికారులకి చెప్పిన వారి మాటల పెడత చెవున పెడుతున్నారు వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలి అర్థం కాక ప్రజలు సతమత అవుతున్నారు మరి వారి బాధలు ఎప్పుడు తీర్చనో వేచి చూద్దాం

# బీఎస్పీ మండల కమిటీ నియామకం





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 08 :** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ )లక్షెట్టిపేట మండల కమిటీ ని మంగళవారం స్థానిక గురునానక్ గార్డెన్స్ లో జోనల్ కో -ఆర్డినేటర్ కాదాసి రవీందర్,జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా జోనల్ కో-ఆర్డినేటర్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ను, బహుజన సమాజపు హక్కులను కాపాడేది కేవలం బీఎస్పీ పార్టీ మాత్రమేనని వివరించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ, అగ్రవర్ణాల పేదల సంక్షేమానికి కృషి చేసేదే బీఎస్పీ అని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...పార్టీని బలోపేతం చేయడానికే కమిటీ లు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా పని చేయడమే బీఎస్పీ లక్ష్యమన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులుగా బెక్కం సృజన్,ప్రధాన కార్యదర్శి గా దీటి శరత్ కుమార్,ట్రెజరర్ గా బోనగిరి మహేష్, జాయింట్ సెక్రటరీ గా చిప్పకూర్తి సంతోష్, సభ్యులు చొప్పదండి ప్రశాంత్,మెడపట్ల శ్రీ వరుణ్,బిరుదుల రవి,అడ్లూరి రాజశేఖర్, బంటి,సంజయ్, శేఖర్,కొల్లూరి ప్రశాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ఫింఛన్లు అర్హులకు అందించాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 08:** చేయుత ఫింఛన్ల లో పెండింగ్ కేసులను పరిశీలిస్తూ మరణించి కేసులను అప్ డేట్ చేసి స్పౌజ్ కు ఫింఛను అందించేలా ప్రత్యేక శ్రద్ద వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరురాధికాగుప్తా మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.

మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా హాజరై ఫింఛన్లు, అంగన్ వాడీ సెంటర్లు, ఇందిరమ్మ ఇళ్లు అంశాల పై మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో మండలాల వారీగా గత కొన్ని నెలలుగా పంపిణీ కాకుండా బ్యాంకులలో, పోస్టాఫిసులలో పెండింగ్ లో ఉన్న చేయుత ఫించన్లను పరిశీలించి అప్ డేట్ చేయాలని ఆదేశించారు. ఫింఛను దారుని ఖాతాలోకి జమ కాకుండా పెండింగ్ లో ఉండడానికి కారణలైన మరణ /వలస/ఆధార్ అప్ డేట్ కేసులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్నీ మండలాలలో ఎక్కువగా పెండింగ లో ఉన్న కేసుల పై మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించి క్లియర్ చేయాలన్నారు. సిఎంఓ కార్యాలయం నుండి వచ్చిన అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్లు తమ తమ పరిధిలో ఉన్న అంగన్ వాడీ సెంటర్లను పరిశీలించి అవసరమై మేరకు టాయిలెట్లు, మంచినీరు, విద్యుత్తు వంటి మౌళిక వసతులను కల్పించాలని అదనపు కలెక్టరు సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ కు వాటర్ ఫిల్టర్లను పంపిణీ చేయాలన్నారు. కొన్ని మున్సిపాలిటీలలో శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పునర్నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్లు తమ వద్ద ఉన్న జనరల్ ఫండ్స్ నుండి ఎన్యూమరేటర్లు గా విధులు నిర్వహించిన అంగన్ వాడీ టీచర్లకు వేతనాలు ఇవ్వాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల వివరాలను పరిశీలించి కొన్ని మండలాల మున్సిపల్ కమీషనర్లను పునఃపరిశీలన చేయవలసిందిగా ఆదేశించారు. అంతే కాకుండా ఎస్ హెచ్ జె గ్రూపుల ద్వారా కుట్టిస్తున్న విద్యార్థుల యూనిఫాం లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని నిర్ణీత గడువులోగా యూనిఫాంలు కుట్టడం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి సిఈఒ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోసెస్, హౌజింగ్ ఈఈ రమణమూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న మదర్స్ మిల్క్ బ్యాంక్ ప్రారంభం

హైదరాబాద్ ఏప్రిల్ 8 ఈ నెల 10 న ధాత్రి సమగ్ర చనుబాలివ్వడం నిర్వహణ కేంద్రం 'మదర్స్ మిల్క్ బ్యాంక్' ఈ నెల 10 న ప్రారంభిస్తున్నట్లు సుషేనా హెల్త్ ఫౌండేషన్ తెలిపింది. గురువారం ఉదయం 11.00 గంటలకు మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణలో జరిగే ఈ ప్రయరంభోస్సవానికి సీనియర్ పీడియాట్రిషియన్ సుషేన హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ముర్కి,సుషేన హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ క్రలేటి, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్- డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపింది .

## నూజివీడు విన్నర్ తో రైతుకు లాభం రైతు భూమయ్య






**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 08 :** నూజివీడు వారి విన్నర్ మొక్కజొన్నతో రైతుకు అధిక లాభం చేకూరుతుందని రైతు పసరిత్తి భూమయ్య అన్నారు.మంగళవారం దండేపల్లి మండలంలోని లక్ష్మీకాంతపూర్ తన వ్యవసాయ క్షేత్రం లో నూజివీడు వారు రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా రైతు భూమయ్య మాట్లాడుతూ...నూజివీడు కంపెనీ విన్నర్ మొక్కజొన్నను రైతులందరూ వాడి అధిక లాభం పొందాలని సూచించారు.అనంతరం కంపెనీ ప్రతినిధి రాజబాబు మాట్లాడుతూ...నూజివీడు 51 సంవత్సరాలు పూర్తిచేసుకుని రైతుల మన్ననలు పొందిందన్నారు. అదేవిధంగా నూజివీడు కంపెనీ రైతు క్షేమం కోరే విత్తనాలను తయారు చేస్తుందని అన్నారు.విన్నర్ మొక్కజొన్న గాలి,వానలను తట్టుకునే వేరు వ్యవస్థను కలిగి ఉంటుంది.ఏక రీతి కండలు కలిగి ఉండి రైతులందరికీ లాభాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓలు చెరుకు వేణుగోపాల్,విజయ్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం లేక సతమతం అవుతున్న ప్రజలు




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పరిధిలో అరేంపుల గ్రామంలో గల శ్రీనిధి టౌన్ షిప్ 2018 లో ప్రారంభమైంది అప్పటినుంచి గ్రామ పంచాయతీకి ప్రతి సంవత్సరం అక్కడ నివసించే ప్రజలు ఇంటి పన్ను చెల్లిస్తూ ఉన్నారు కాని ఇంటి పన్ను వసూలు చేసేటప్పుడు తప్ప మిగతా రోజులలో అధికారులు వాళ్ళకు కావలసిన దేని గురించి పట్టించుకోవడం లేదు ఒక పక్క పాలకవర్గం లేక వారి బాధలు చెప్పుకునే పరిస్థితి లేక కుమిలిపోతున్నారు వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాక అక్కడ ప్రజలు సతమతమవుతున్నారు ఉదాహరణకి టౌన్ %ప్షజా% లో గత 15 రోజుల క్రితం వెంచర్ మధ్యలో గల విధి లేటు పోయినద దాని గురించి ఎన్నిసార్లు అధికారులకి చెప్పిన వారి మాటల పెడత చెవున పెడుతున్నారు వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలి అర్థం కాక ప్రజలు సతమత అవుతున్నారు మరి వారి బాధలు ఎప్పుడు తీర్తాయో వేచి చూడాలి

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఏప్రిల్ 08:** తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ- కిడ్జ్ విద్యార్థులు కేజీ క్లాసులు పూర్తి చేసుకొని ప్రాథమిక తరగతులలో అడుగు పెడుతున్న విద్యార్థులకు ఈ చాంప్స్ విద్యార్థులు వారి యొక్క ప్రాథమిక తరగతులు పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత చదువులను చదువుకొని గొప్ప స్థాయిలలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్, ఈ-చాంప్స్ ఆర్%ఒ%డి హెడ్ మహేశ్వరి, ఈ-కిడ్జ్ ఆర్%ఒ%డి హెడ్ మీనా, ఈ-చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీ భవాని, ఈ కిడ్జ్ కో- ఆర్డినేటర్ నూర్, ఈ-చాంప్స్ వీపీ సరిత, ఈ -కిడ్జ్ వీపీ షాహీన్, మహేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

### నూతన సభ్యులకు సభ్యత్వాల స్వీకరణ




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 8**వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) పనిచేస్తుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికిల్ల భానుచందర్ అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు యోహాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా టిడబ్ల్యుజేఎఫ్ పనిచేస్తుందని వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పనిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో జర్నలిస్టులు సమస్యల పైన నిరంతరం అధ్యయనం చేస్తూ స్థానిక అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు వినతి పత్రాలు అందజేస్తూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటాలు చేస్తూ జర్నలిస్టులకు రావాల్సిన న్యాయమైన డిమాండ్ల కోసం పనిచేస్తుందని అన్నారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నూతన జర్నలిస్టు సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ కాజాఖాన్, సభ్యులు రచ్చ రవికృష్ణ,ఎండిరఫీ, శ్రీనివాస్, రాజు, సంతోష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :** షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో గల మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సంచాలకులు డాక్టర్ జి.సునీల్బాబు,మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్,కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల,పెద్దపల్లి డి.సి.పి.లు ఎ.భాస్కర్, పి.కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు చేపట్టి పరిహారం అందించాలని, ఎఫ్.ఐ.ఆర్.,కన్విక్షన్ కు సంబంధించి సరైన విధముగా పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి.,ఎస్.టి.కేసులలో 60 రోజుల లోగా చార్జ్ షీట్ నమోదు చేయాలని తెలిపారు.కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ,మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని,చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం విషయంలో జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందని, తదుపరి బడ్జెట్ కొరకు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు.ఎస్.సి.ల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 35 లక్షల రూపాయలు మంజూరు కాగా 14 కులాంతర వివాహ జంటలకు అందించడం జరిగిందని తెలిపారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద జిల్లాలో 13 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5 మంది అభ్యర్థుల ఎంపిక జరిగిందని,వీరిలో ముగ్గురు విద్యార్థులకు నిధులు విడుదల చేయడం జరిగిందని,మిగిలిన ఇద్దరు విద్యార్థుల సంబంధిత పత్రాలను ఆన్ లైన్లో సమర్పించిన తరువాత నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

డి.సి.పి.మాట్లాడుతూ... జిల్లాలోని హత్య,అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్.సి.,ఎస్.టి. కోర్టు లేనందున అట్టి కోర్టు ఏర్పాటుకై పరిశీలించాలని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా కమీషన్ సభ్యులు స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం అట్రాసిటీ కేసులకు సంబంధించి డివిజన్ల వారిగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,రాజస్వ మండల అధికారులు, మంచిర్యాల,బెల్లంపల్లి, జైపూర్,పెద్దపల్లి ఎ.సి.పి.లు,పోలీసు శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం.

### రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



మంగపేట మండలం. ములుగు జిల్లా. అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల వివరాలను సేకరిస్తున్నామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం మంగపేట మండలం నర్సింహసాగర్ గ్రామంలో అకాల వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటలను అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నష్టపోయిన రైతులను నష్టపోయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ నష్టపరిహారం అందే విషయంలో రైతులు ఎవరు ఆందోళన చెందావద్దని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి వెంటనే తమకు అందజేయాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల వివరాలను అందచేయాలని ఆదేశించడం జరిగిందని, నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు.

అనంతరం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహా స్వామీ దేవాలయంను కలెక్టర్ సందర్శించి, మే నెలలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో ఆధునీకరించిన పాస్పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్

విజయవాడవిజయవాడ లో ఆధునికరించిన పాస్ పోర్ట్ సేవా కేంద్రం కార్యాలయాన్ని ముఖ్యఅతిథిగా కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆఫీసులకి దీటుగా పాస్ పోర్ట్ కార్యాలయం తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్రం లో విశాఖతో పాటు విజయవాడ లో రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం ద్వారా సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ లో భాగంగా ఏపి అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు.అమరావతి లో కూడా ప్రాంతీయ విదేశాంగ శాఖ కార్యాలయం రెండు ఎకరాలలో ఏర్పాటు కానున్నదని తెలిపారు. ప్రజలకు పాస్ పోర్ట్ సేవలు ఎప్పటికప్పుడు మరింత సరళతరం చేసి ఆ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తొలుత కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ కు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం పలికారు.

## రాప్తాడు లో జగన్ పర్యటన

అనంతపురం వైసీపీ అధినేత జగన్ ఈరోజు ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించారు.ఇటీవల హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శించారు. మరోవైపు, జగన్ వచ్చిన హెలికాప్టర్ డ్యామేజ్ అయింది. జగన్ కు స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు హెలిప్యాడ్ వద్దకు వచ్చారు. హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండ్ కాగానే దాని మీదకు వైసీపీ కార్యకర్తలు దూసుకుపోయారు. దీంతో, హెలికాప్టర్ స్వల్పంగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో అదే హెలికాప్టర్ లో బెంగళూరుకు వెళ్లడం సురక్షితం కాదని పైలట్లు జగన్ కు చెప్పారు. దీంతో, ఆయన రోడ్డు మార్గంలో బెంగళూరుకు పయనమయ్యారు. .

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com